ప్రజాశక్తి
మంగళవారం 10 సెప్టెంబర్ 2024
5
అనంతపురం

12న ఐఎబి..!

తాగు, సాగునీటి కేటాయింపులపై నిర్ణయం

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

ఎట్టకేలకు సాగునీటి సలహా మండలి (ఇరిగేషన్ అడ్వయిజరీ బోర్డు) సమావేశం ఈనెల 12వ తేదీన నిర్వహించడానికి అధికారులు నిర్ణయించారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో తుంగభద్ర ఎగువ ప్రధాన కాలువ, హంద్రీనీవా కాలువల నీటి కేటాయింపులు, వినియోగంపై ఈ సమావేశం నిర్ణయం చేయనున్నారు. ఈసారి వర్షాలు పుష్కలంగా వచ్చి ప్రధాన ప్రాజెక్టులన్నింటిలోనూ నీరు నిండుగానున్నాయి. జిల్లా అవసరాలకు తగ్గట్టు నీటిని అదనంగా తీసుకోలేని పరిస్థితులే నెలకొని ఉన్నాయి. మరోవైపు తుంగభద్ర డ్యామ్ 19వ గేటు కొట్టుకుపోవడం, దాని మరమ్మతులు తదితర ఆటంకాలు ఏర్పడ్డాయి. అయినా నీరు అవసరానికి తగ్గట్టు తుంగభద్ర డ్యామ్‌లోనున్నాయి. జిల్లా అవసరాలకు తగ్గట్టు అదనంగా నీటిని మాత్రం తీసుకోలేని దయనీయ స్థితి నెలకొంది. తుంగభద్ర ప్రధాన ఎగువ కాలువ ఆధునీకరణ లేకపోవడంతో కాలువ శిథిలావస్థకు చేరింది. ఎక్కువ నీరు తీసుకోవడానికి వీల్లేకుండా ఉంది. అదనంగా నీరు తీసుకుంటే గండ్లు పడే అవకాశాలున్నాయి. డ్యామ్‌లో పుష్కలంగా నీరున్నా 1800 క్యూసెక్కులకు మించి నీరు తీసుకోలేకపోతున్న పరిస్థితి ఉంది. ఈ ఏడాది కూడా 26 టిఎంసిలతోనే సరిపెట్టుకోవాల్సి వస్తోంది. అధికారిక అంచనాల ప్రకారం ఇందులో పది టిఎంసిలు తాగునీటికి 16 టిఎంసిలు సాగునీటికి వినియోగించాలన్నది ప్రాథమిక అంచనా. లక్ష ఎకరాలకు ఆన్ అండ్ ఆఫ్ పద్ధతిలో ఈసారి నీటిని విడుదల చేస్తే ఎలాగుంటుందన్న ఆలోచన కూడా అధికారులు చేస్తున్నారు. తద్వారా ఆయకట్టుకు కొంత ఎక్కువ సమయం ఇచ్చేందుకు వీలవుతుందని అంచనా వేస్తున్నారు. ఎందుకంటే జిల్లాలో ఆగస్టు ఆఖరి వారం నుంచి వర్షాలు బాగా పడుతున్నాయి. పంటలకు అదనంగా నీరు అవసరమూ ఇప్పట్లో ఉండే అవకాశం తక్కువగా ఉంటటుంది కాబట్టి ఈ రకమైన ప్రతిపాదన ఐఎబి ముందు ఉంచేందుకు సిద్ధమయ్యారు. ఐఎబిలో అధికారులతోపాటు, ప్రజాప్రతినిధులు సభ్యులుగా ఉంటారు. వారు కూడా దీనిపై నిర్ణయం చేయాల్సి ఉంటుంది. కాబట్టి ఈనెల 12వ తేదీన జరిగే ఐఎబిలో తుంగభద్ర ఎగువ ప్రధాన కాలువ కింద వచ్చే మిడ్‌పెన్నార్ ఉత్తర, దక్షిణ కాలువలతోపాటు, పిఎబిఆర్ కుడికాలువకు నీటిని విడుదల తేదీలపై నిర్ణయం చేయాల్సి ఉంటుంది. ఇక హంద్రీనీవా ద్వారా కూడా నీళ్లు జిల్లాకు వస్తున్నాయి. ఈ నీటి వినియోగంపైనా ఈ సమావేశంలో చర్చించనున్నారు. ప్రధానంగా సత్యసాయి జిల్లాలో అనేక చెరువులకు నీటిని హంద్రీనీవా ద్వారా అందివ్వటం జరుగుతోంది. ఈ నీటి కేటాయింపులపైనా ఈ సమావేశంలో నిర్ణయం తీసుకునే అవకాశాలున్నాయి. ఇక ఈ సమావేశంలో అధ్వానంగానున్న తుంగభద్ర ఎగువ ప్రధాన కాలువ, హంద్రీనీవా వెడల్పుపైనా ప్రజాప్రతనిధులు ఏ రకంగా స్పందిస్తారన్నది చూడాల్సి ఉంది. గత ప్రభుత్వ హయాంలో తుంగభద్ర ఎగువ ప్రధాన కాలువ ఆధునీకరణ పనులను రద్దు చేసింది. ఇక హంద్రీనీవా కాలువను ఆరు వేల క్యూసెక్కులకు పెంచుతామని ప్రకటించి టెండర్లు ఆహ్వానించింది. అయితే పనులు ప్రారంభమవలేదు. ఇప్పుడు తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక జరుగుతున్న తొలి ఐఎబి సమావేశంలో ఈ అంశాలపై ప్రజాప్రతినిధులు ఏ విధంగా స్పందిస్తారన్నది చూడాల్సి ఉంది.

కలెక్టరేట్ వద్దకు ర్యాలీగా వస్తున్న సిఐటియు నాయకులు, తాగునీటి సరఫరా కార్మికులు

తాగునీటి సరఫరా కార్మికుల నిరసనాగ్రహం

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

వేతన బకాయిలు, పిఎఫ్, ఈఎస్ఐ తదితర సమస్యల పరిష్కారంపై శ్రీరామ్‌రెడ్డి, శ్రీసత్యసాయి తాగునీటి సరఫరా కార్మికులు సిఐటియు ఆధ్వర్యంలో నిరసనగ్రాహం వ్యక్తం చేశారు. సమస్యల పరిష్కారం కోరుతూ తాగునీటి సరఫరా కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె సోమవారం 5వ రోజుకు చేరుతుంది. సమ్మెలో భాగంగా కార్మికులు సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం నాడు కలెక్టరేట్ ఎదుట ధర్నాకు పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా టవర్‌క్లాక్ నుంచి సప్తగిరి సర్కిల్, సంఘమేష్ సర్కిల్ మీదుగా కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. ప్లేట్లు, గరిట, వంట సామగ్రితో చప్పుడు చేసుకుంటూ ప్రదర్శన చేపట్టారు. కార్మికులు, సిఐటియు నాయకులు కలెక్టరేట్ లోపలికి ప్రవేశించేందుకు ప్రయత్నించగా అప్పటికే అక్కడ మోహరించిన పోలీసులు వారిని అడ్డుకున్నారు. కలెక్టరేట్‌లోకి వెళ్లేందుకు వీల్లేదంటూ అడ్డుకున్నారు. తమ న్యాయమైన సమస్యలను అధికారులకు చెబుతామని లోపలికి వెళ్లేందుకు అనుమతి ఇవ్వాలంటూ సిఐటియు నాయకులు పోలీసుల దృష్టికి తీసుకెళ్లారు. అయినా వారు ఒప్పుకోకపోవడంతో నాయకులు, పోలీసుల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ఈ సమయంలో కార్మికులు రోడ్డుపై బైటాయించి నినాదాలు చేశారు. ధర్నా నేపథ్యంలో కదిరి, అనంతపురం రహదారిపై వాహనాలు భారీగా నిలిచిపోయాయి. ఈ సమయంలో పోలీసులు సమస్యను కలెక్టర్ వినోద్‌కుమార్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన సూచన మేరకు వినతిపత్రాలు అందించి, సమస్యను తెలిపేందుకు కార్మికులు, నాయకులను విడివిడిగా కలెక్టరేట్లోకి అనుమతించారు. కార్మికులు, నాయకులు ఒకరి తర్వాత ఒకరు బృందంగా రెవెన్యూ భవన్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక వద్దకు వెళ్లారు. అక్కడ అర్జీలను స్వీకరించేందుకు ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఇ హసన్‌బాషా రావడంతో నాయకులు తాము కలెక్టర్‌ను కలిసి సమస్యలను విన్నవిస్తామని పట్టుబట్టారు. దీంతో పోలీసులు ఒక్కొక్కరిని లోపలికి అనుమతించి వినతపత్రం ఇచ్చే ఏర్పాటు చేశారు. దీంతో నాయకులు, కార్మికులు కలెక్టర్‌కు సమస్యలను విన్నవించారు. కార్మికుల సమస్యలపై స్పందించిన కలెక్టర్ వేతనాల సమస్యలను రాష్ట్ర స్థాయి అధికారులతో మాట్లాడి త్వరలోనే జీతాలు చెల్లించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సిఐటియు నాయకులు, కార్మికుల సమక్షంలోనే ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఇ హసన్‌బాషా, జెడ్పీ సీఈఓ ఓబుళమ్మను పిలిచి సమస్యలను పైస్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

- ◆ అనంతలో నిరసన ప్రదర్శన
- ◆ కలెక్టరేట్‌లోకి చొచ్చుకెళ్లేందుకు ప్రయత్నం
- ◆ అడ్డుకున్న పోలీసులు.. రోడ్డుపై బైఠాయింపు
- ◆ కార్మికుల ఆందోళనకు దిగొచ్చిన అధికారులు
- ◆ కలెక్టర్‌తో నేరుగా మాట్లాడి సమస్యలు తెలిపేలా అనుమతి
- ◆ వేతన సమస్యలను పరిష్కరిస్తామని కలెక్టర్ హామీ

కలెక్టర్‌కు సమస్యలను విన్నవిస్తున్న సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు జి.ఓబులు

తాగునీటి సరఫరా కార్మికులపై నిర్లక్ష్యం

సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు జి.ఓబులు

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా శ్రీసత్యసాయి, శ్రీరామ్‌రెడ్డి తాగునీటి సరఫరా కార్మికుల సమస్యల పరిష్కారంలో అడుగడుగునా ప్రభుత్వాల నిర్లక్ష్యం కొనసాగుతోందని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు, శ్రీ సత్యసాయి శ్రీరామ్ రెడ్డి తాగునీటి సరఫరా కార్మికుల యూనియన్ గౌరవాధ్యక్షులు జి.ఓబులు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.నాగేంద్రకుమార్ విమర్శించారు. కలెక్టరేట్ వద్ద ధర్నా సందర్భంగా వారు మాట్లాడుతూ తాగునీటి పథకం కార్మికుల సమస్యలపై గత ప్రభుత్వం తీవ్ర అలసత్వం వహించిందన్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తాగునీటి సరఫరా పథకాన్ని పటిష్టం చేస్తామని హామీ ఇవ్వడంతో కార్మికులు సంతోషించారని తెలిపారు. అయితే ఇప్పటికీ కార్మికులకు బకాయి వేతనాలు చెల్లించడంలో తీవ్ర జాప్యం జరుగుతుండడం బాధాకరం అన్నారు. ఇచ్చే అరకొర వేతనాలు నెలనెలా ఇవ్వకుంటే కార్మికుల కుటుంబాలు ఎలా గడుస్తాయని ప్రశ్నించారు. వేతనాల కోసం మూడు నెలలకు ఒకసారి రోడ్లు ఎక్కే పరిస్థితి నెలకొందన్నారు. తక్షణమే కార్మికుల బకాయి వేతనాలు, ఈఎస్ఐ, పిఎఫ్ చెల్లించాలని కోరారు. క్వాలిటీ కంట్రోల్, క్వాలిటీ అసెస్మెంట్ విధానాన్ని ఉపసంహరించాలని విజ్ఞప్తి చేశారు. తొలగించిన కార్మికులను తక్షణమే వీధుల్లోకి తీసుకోవాలని, కాంట్రాక్ట్ విధానం రద్దు చేసి కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షురాలు ఎం.నాగమణి, శ్రీ సత్యసాయి కార్మికుల యూనియన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఈశ్వరయ్య, నాయకులు ఎన్.శ్రీనివాసులు, ఎం.శ్రీరాములు, శ్రీరామ్ రెడ్డి కార్మికుల యూనియన్ అధ్యక్షులు ఆర్.ఎర్రిస్వామి, ఎస్.రామాంజనేయులు, రాముడు పాల్గొన్నారు.

చిత్తశుద్ధితో ప్రభుత్వ కార్యక్రమాల నిర్వహణ

13లోపు బదిలీల ప్రక్రియ పూర్తి చేయాలి : కలెక్టర్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

అధికారులతో సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ వినోద్‌కుమార్

వివిధ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించే ప్రభుత్వ కార్యక్రమాలను చిత్తశుద్ధితో నిర్వహించాలని కలెక్టర్ డా॥వి.వినోద్ కుమార్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో బదిలీలు, ఆల్ ఇండియా రేడియోలో చేపట్టబోయే కార్యక్రమాలు, విజయవాడ వరద సహాయక చర్యలు తదితర అంశాలపై జిల్లా శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉద్యోగుల బదిలీలకు సంబంధించి ఆయా శాఖల పరిధిలో ఈనెల 13వ తేదీలోపు ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. విజయవాడ వరద సహాయక కార్యక్రమాల్లో పాల్గొనేందుకు జిల్లా నుంచి 182 మంది అధికారులు, సిబ్బందిని కేటాయించగా, పూర్తిస్థాయిలో వారు అక్కడికి వెంటనే వెళ్లేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆల్ ఇండియా రేడియోలో ప్రతి గురువారం ఉదయం 7:45 గంటల నుంచి 8:15 గంటల వరకు అరగంట సేపు ప్రభుత్వ కార్యక్రమాల గురించి ప్రజలకు, రైతులకు తెలియజేసే ఏర్పాటు చేయాలన్నారు.

సమస్యలను సత్వరం పరిష్కరించాలి

అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి కలెక్టర్ అర్జీలను స్వీకరించారు. డిఆర్ఒ జి.రామకృష్ణారెడ్డి, ఎస్‌డిసిలు శిరీష, కరుణకుమారి, వ్యవసాయ శాఖ జెడి ఉమామహేశ్వరమ్మతో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి 315 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వస్తున్న అర్జీలను సత్వరం పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. అనంతరం మహిళాభివృద్ధి, శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఆహారం వైవిధ్యం – ప్రాముఖ్యతపై తయారుచేసిన పోస్టర్‌లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



ఉదయం 11 గంటలు అయినా ఖాళీగా ఉన్న సచివాలయ సిబ్బంది కుర్చీ

సిబ్బంది ఎవరూ లేకపోవడంతో ఆర్‌బికె కేంద్రం వద్ద వేచి ఉన్న రైతులు

సమయానికి రాని సచివాలయ ఉద్యోగులు

ప్రజాశక్తి ఆత్మకురు

ఆత్మకూరు మండల పరిధిలో ముట్టల గ్రామ సచివాలయం సిబ్బంది సమయ పాలన పాటించడం లేదని గ్రామస్తులు పేర్కొంటున్నారు. సోమవారం నాడు ఉదయం 11 గంటలకు సచివాలయంలో ఒక మహిళా పోలీస్ తప్ప మిగిలిన ఏ ఒక్కరూ విధులకు హాజరు కాలేదు. ఆర్‌బికె వద్ద ఈ పంట అప్లికేషన్లు ఇవ్వడానికి ఈనెల 15వ తేదీ ఆఖరని అధికారులు చెబుతున్నారు. సచివాలయ ఉద్యోగులు మాత్రం సమయానికి రాకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. సోమవారం నాడు నిర్వహించాల్సిన గ్రీవెన్స్‌కు కూడా సిబ్బంది అందుబాటులో ఉండకపోవడం గమనార్హం. ఉన్నతాధికారులు స్పందించి సమయ పాలన పాటించని సచివాలయ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

అనంతకు టీమ్ ఎ, బి జట్లు

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

దులీప్ ట్రోఫీ 2024లో భాగంగా తదుపరి మ్యాచ్‌లు ఆడేందుకు టీమ్ ఎ, బి జట్లు అనంతపురం నగరానికి చేరుకున్నాయి. టీమ్ ఎ, టీమ్ జట్లకు సంబంధించిన సభ్యులను బిసిసిఐ ప్రకటించింది. ఇందులోని సభ్యులు అందరూ బెంగళూరు నుంచి అనంతపురానికి సోమవారం చేరుకున్నారు. ఆర్డీటీ రెండు మైదానాల్లో నాలుగు జట్లు మ్యాచ్‌లు ఆడనున్నాయి.

టీమ్ ఎ జట్టు : మయాంక్ అగర్వాల్ (కెప్టెన్), రియాన్ పరాగ్, ఎస్‌కె.రషీద్, తిలక్ వర్మ, శివమ్ దూబే, అక్షయ్ వాడ్కర్, థనుష్ కోటియన్, షమ్స్ ములానీ, ప్రసిద్ధ్ కృష్ణ, ఖలీల్ అహ్మద్, అవేష్ ఖాన్, కుమార్ కుషర్గా, శాశ్వత్ రావత్, అక్విబ్ ఖాన్, ప్రథమ్ సింగ్. కోచ్: సునీల్ జోషి.

టీమ్-బి : అభిమన్యు ఈశ్వరన్ (కెప్టెన్), రింకూ సింగ్, నవదీప్ సైనీ, వాషింగ్టన్ సుందర్, ముఖేష్ కుమార్, ఆర్.సాయి కిషోర్, ముషీర్ ఖాన్, నితీష్ కుమార్ రెడ్డి, సుయాష్ ప్రభుదేశాయ్, రాహుల్ చాహర్, ఎన్.జగదేసన్, హిమాన్షు మంత్రి, సౌరాశిష్ లహరి, మోహిత్ అవస్తి, సింగ్, కోచ్ సితాన్షు కోటక్.

టీమ్ డి జట్టులో స్వల్ప మార్పులు చేసుకున్నాయి. ఇందులో అక్షర్ పటేల్ స్థానంలో నిశాంత్, తుషార్ దేశ్ పాండే స్థానంలో కావరప్ప ఉన్నారు. సెప్టెంబర్ 12 నుంచి 15వ తేదీ వరకు దిలీప్ ట్రోఫీ తదుపరి మ్యాచ్‌లు జరగనున్నాయి.

గణేష్ నిమజ్జనానికి పటిష్ట చర్యలు

ప్రజాశక్తి -అనంతపురం క్రైం

ఈ నెల 11వ తేదీన అనంతపురం నగరంలో జరిగే వినాయక నిమజ్జనోత్సవానికి సంబంధించి జిల్లా పోలీసులు పటిష్ట చర్యలను చేపట్టారు. ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు ఆయా ప్రాంతాల్లో ఇప్పటికే ఏర్పాట్లను పూర్తి చేశారు. విగ్రహాలను ఊరేగింపుగా తీసుకెళ్లడానికి రూట్ మ్యాప్‌ను తయారు చేశారు. సప్తగిరి సర్కిల్, రాజీవ్ రోడ్డు, శ్రీకంఠం సర్కిల్, తిలక్ రోడ్డు, తాడిపత్రి బస్‌స్టాండ్, గాంధీబజార్, బసవన్న కట్ట, సూర్యనగర్ సర్కిల్, సప్తగిరి సర్కిల్, టవర్ క్లాక్, పిటిసి, నడిమివంక, కళ్యాణదుర్గం బైపాస్ మీదుగా వెళ్లి నిజమజ్జనం చేసే ఏర్పాట్లు చేశారు. 10 అడుగుల కంటే ఎత్తైన విగ్రహాలు పంపనూరు కెనాల్ వద్ద, 10 అడుగుల కంటే తక్కువ ఎత్తు కలిగిన విగ్రహాలు రాచానపల్లి వంక వద్ద నిమజ్జనం చేసేలా పోలీసులు సూచనలు చేశారు. 11వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు గణేష్ విగ్రహాల ఊరేగింపును ప్రారంభించాలని తెలియజేశారు. విగ్రహాల ఊరేగింపు సందర్భంగా ప్రజలు, వాహనదారులకు ఎటువంటి ఇబ్బంది కలుగకుండా నిర్వాహకులు సహకరించాలన్నారు.

రేషన్ బియ్యం పక్కదారి..?

ప్రజాశక్తి-కుందుర్పి

కుందుర్పి మండలంలో చౌకధాన్యపు డిపోల ద్వారా పేదలకు అందించాల్సిన రేసన్ బియ్యం పక్కదారి పడుతోందని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఇటీవల నూతనంగా ఏర్పడిన ప్రభుత్వంలో కొత్త డీలర్లు చౌకధాన్యపు డిపోల బాధ్యతలను తీసుకున్నారు. వీరు ప్రజలకు రేషన్ బియ్యం ఇవ్వకుండా ఏవో కుంటిసాకులు చెప్పి మోసం చేస్తున్నట్లు తెలుస్తోంది. డీలర్లు బియ్యం ఇవ్వకుండా కార్డుదారులతో వేలిముద్రలు తీసుకుని బఫర్‌ను తగ్గించి బియ్యాన్ని పక్కదారి పట్టిస్తున్నారు. బియ్యం ఇవ్వాలంటూ రేషన్ షాపుల వద్దకు పేదలు వెళ్తే ఏవో కుంటిసాకులు చెప్పి డీలర్లు తప్పించుకుంటున్నారు. గట్టిగా ప్రశ్నించే వారిపైనా బెదిరింపులకూ దిగుతున్నట్లు తెలుస్తోంది. ఈ విషయం సంబంధిత మండల పౌరసరఫరాల అధికారులకు తెలిసినా వారు చూసీచూడనట్లు వ్యవహరిస్తుండడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. రేషన్ బియ్యం పక్కదారిలో అధికారుల పాత్ర కూడా ఉందనే విమర్శలు ఉన్నాయి. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి మండలంలో రేషన్ బియ్యం పంపిణీపై తనిఖీలు నిర్వహిస్తే జరిగిన అక్రమాలు బయటకు వస్తాయని ప్రజలు చెబుతున్నారు.

యుటిఎఫ్ స్వర్ణోత్సవ ఆటల సంబరాలు

విజేతలకు బహుమతులను అందిస్తున్న గేయానంద్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

యుటిఎఫ్ ఆవిర్భవించి 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా స్వర్ణోత్సవ సంబరాలను ఆ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఉపాధ్యాయులకు అనంతపురం వేదికగా పలు జిల్లా స్థాయి క్రీడా పోటీలను నిర్వహిస్తున్నారు. సోమవారం నాడు ఆర్ట్స్ కళాశాల మైదానంలో పోటీలను మాజీ ఎమ్మెల్సీ డా॥గేయానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యుటిఎఫ్ అధ్యయనం.. అధ్యాపనం.. సామాజిక స్పృహ అనే సిద్ధాంతాలతో పనిచేస్తూ ఉపాధ్యాయుల హక్కుల కోసమే పోరాటం చేస్తోందన్నారు. ప్రస్తుతం స్వర్ణోత్స వేడుకల్లో భాగంగా ఉపాధ్యాయులకు క్రీడా పోటీలను నిర్వహించడం అభినందనీయం అన్నారు. ఉపాధ్యాయులు క్రీడల్లో పాల్గొనడం వల్ల శారీరక, మానసిక ఉల్లాసం పొందుతారన్నారు. ఒత్తిడిని దూరం చేసుకని పాఠశాలల్లో బోధనను కొనసాగించేందుకు క్రీడలు తోడ్పడుతాయన్నారు.

బహుమతుల ప్రదానం

ఆటల పోటీల్లో విజేతలకు గేయానంద్ బహుమతులు అందించారు. ఇండోర్ స్టేడియంలో జరిగిన బ్యాడ్మింటన్ డబుల్ పోటీల్లో ప్రథమ బహుమతి వి.శివప్రసాద్ నాయుడు, వై.రామాంజనేయులు, ద్వితీయ బహుమతి టి.వేణుగోపాల్, కె.నాగరాజు, బ్యాడ్మింటన్ సింగిల్స్‌లో ప్రథమ బహుమతి బి.సురేష్, ద్వితీయ బహుమతి వై.లక్ష్మణ్, క్రికెట్ పోటీల్లో ప్రథమ బహుమతి రాయదుర్గం, ద్వితీయ బహుమతి అనంతపురం జట్లు, వాలీబాల్ ప్రథమ బహుమతి ఉరవకొండ, ద్వితీయ బహుమతి రాయదుర్గం జట్టు క్రీడాకారులకు బహుమతులను అందజేశారు. ఆటల పోటీల్లో భాగంగా ఈ నెల 14, 22వ తేదీన పలు క్రీడా విభాగాల్లో పోటీలు జరుగుతాయని ఆసక్తిగల ఉపాధ్యాయులు పేర్లు నమోదు చేసుకోవాలని యుటిఎఫ్ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో ఇండోర్ స్టేడియం ప్రధాన కార్యదర్శి సుబ్బారావు, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కోటేశ్వరప్ప, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గోవిందరాజులు, లింగమయ్య, గౌరవాధ్యక్షులు రమణయ్య, సహాధ్యక్షులు రాముప్ప, రాష్ట్ర కౌన్సిలర్ ఈశ్వరయ్య, జిల్లా కార్యదర్శులు రవికుమార్, సంజీవ్ కుమార్, ఆడిట్ కమిటీ కన్వీనర్ సుబ్బరాయుడు, కొండప్ప, గంగాధర్, శ్రీనివాసులు, ఆదిశేషయ్య, నాగేంద్ర, రాజేంద్ర పాల్గొన్నారు.

సక్రమంగా రేషన్ పంపిణీ చేయాలి

సిపిఎం నగర 1వ కమిటీ కార్యదర్శి వి.రామిరెడ్డి

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

రేషన్ పంపిణీని పరిశీలిస్తున్న సిపిఎం నాయకులు

పేదలకు చౌక దుకాణాల ద్వారా రేషన్ సక్రమంగా పంపిణీ చేయాలని సిపిఎం నగర 1వ కమిటీ కార్యదర్శి వి.రామిరెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం నగరంలోని పలు ప్రాంతాల్లో పంనిణీ చేస్తున్న రేషన్ బియ్యాన్ని సిపిఎం నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్నిచోట్ల బియ్యం మాత్రమే ఇస్తుంటే, మరికొన్ని చోట్ల చక్కెర, కందిపప్పు, గోధుమలు ఇస్తున్నారన్నారు. ప్రతిచోట బియ్యంతోపాటు చక్కెర, గోధుమపిండి, మంచినూనె, కందిబేడలు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే దసరాకు నిత్యావసర సరుకుల కానుకగా ఇవ్వాలని కోరారు. అంతేగాకుండా స్టోర్ ద్వారా కాకుండా గత ప్రభుత్వం మాదిరిగా ప్రభుత్వ వాహనాల్లో ఇళ్ల వద్దకే రేషన్ సరఫరా చేయాలన్నారు. అలాగే తూకాల్లో మోసాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆయా సమస్యల పరిష్కారానికి సిపిఎం ఆధ్వర్యంలో ఈనెల 12వ తేదీ గురువారం తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర నాయకులు ప్రకాష్, మసూద్, జీవ, రాజు, ఎన్టీఆర్ సీనా, వెంకటేశు, గఫూర్, వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

2023 ఖరీఫ్, రబీ బీమా చెల్లించాలి

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

2023 ఖరీఫ్, రబీ సీజన్లలో జిల్లాలో పంటలు నష్టపోయిన రైతులకు వెంటనే బీమా సొమ్ము చెల్లించాలని ఎపి రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.చంద్రశేఖర్‌రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం రైతుసంఘం ఆధ్వర్యంలో అనంతపురం రూరల్ మండలం సోమలదొడ్డి, తాటిచెర్ల సచివాలయాల్లో అధికారులకు వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 2023 ఖరీఫ్, రబీలో సీజన్లలో తీవ్రమైన కరువు పరిస్థితులు ఏర్పడి రైతులు భారీగా నష్టపోయారన్నారు. అప్పటి ప్రభుత్వం ఖరీఫ్‌లో 25 మండలాలు, రబీలో 14 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించినా సహాయక చర్యలు మాత్రం చేపట్టలేదన్నారు. కావున పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు అన్నదాత సుఖీభవ కింద రూ.20వేలు పెట్టుబడి సాయం రైతుల ఖాతాల్లో జమ చేయాలన్నారు. వీటితోపాటు హెచ్ఎల్‌సి నీరు విడుదల చేయాలని, వ్యవసాయ మోటార్లకు మీటర్ల బిగింపును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం మండల నాయకులు సుదర్శన్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, తిరుపాల్, గంగాధర్, నాగేంద్ర, రఘురాములు, తాటిచెర్ల గ్రామ రైతులు వెంకట్రామిరెడ్డి, మాధవ్, తదితరులు పాల్గొన్నారు.



బుక్కరాయసముద్రం మండలంలో వినతిపత్రం సమర్పిస్తున్న ఎపి రైతుసంఘం నాయకులు

బుక్కరాయసముద్రం : జిల్లాలో అతివృష్టి, అనావృష్టి కారణాలతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని ఎపి రైతుసంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం మండల కేంద్రంతోపాటు రెడ్డిపల్లి, కొర్రపాడు సచివాలయాల్లో ఏపీ రైతుసంఘం ఆధ్వర్యంలో వినతిపత్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు వి.శివారెడ్డి, కుళ్లాయప్ప, రైతుసంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు వెంకట కొండ, డి.శ్రీనివాసులు, రైతుసంఘం జిల్లా కమిటీ సభ్యులు సంజీవరెడ్డి, చిన్న పుల్లయ్య, కొర్రపాడు నారాయణస్వామి, రెడ్డిపల్లి నారాయణస్వామి, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల్లో రాజీపడొద్దు

అనంతపురం కలెక్టరేట్ : నియోజకవర్గం పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో ఎక్కడా రాజీపడకుండా చేయాలని ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. సోమవారం అనంతపురంలోని తన క్యాంపు కార్యాలయంలో ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, రేషన్ పంపిణీ, పంటల సాగు తదితర అంశాలపై ఆరాతీశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో నిర్మించబోయే సీసీ రోడ్లు, ఇతర పనుల్లో లోటుపాట్లు ఉంటే తన దృష్టికి తీసుకుని రావాలని సూచించారు. ప్రస్తుతం పొలం పిలుస్తోంది ప్రారంభమవుతున్న నేపథ్యంలో రైతులు ఎలాంటి పంటలు సాగు చేస్తున్నారు.. ఈ క్రాప్ నమోదు వంటి అంశాలపై దృష్టి సారించాలన్నారు. రైతులకు ప్రభుత్వం అందించే ప్రోత్సాహకాల గురించి ఎప్పటికప్పుడు తెలియజేయాలన్నారు. మరోవైపు గ్రామాల్లో ప్రతి ఒక్కరికీ రేషన్ సక్రమంగా అందాలన్నారు. లబ్ధిదారుల నుంచి ఎలాంటి ఫిర్యాదులు ఉండకూడదన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

వరద బాధితుల కోసం కూరగాయలు

నిత్యావసర సరుకుల లారీల వద్ద ఎమ్మెల్యే దగ్గుపాటి

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

విజయవాడ ప్రాంత వరద బాధితుల సహాయార్థం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో అనంతపురం నుంచి భారీ ఎత్తున కూరగాయలను సోమవారం విజయవాడకు తరలించారు. దాదాపు 30 టన్నుల టమోటా, 30 టన్నుల ఇతర కూరగాయల వాహనాలకు ఎమ్మెల్యే జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విజయవాడలో వరద బాధితులకు అండగా నిలిచేందుకు ఇప్పటికే తమ బృందం వెళ్లిందని, రేపటి నుంచి సేవా కార్యక్రమాల్లో పాల్గొంటుందన్నారు. ముఖ్యంగా నిత్యవసరాలు, బెడ్‌షీట్స్ వంటివి స్థానికంగానే కొనుగోలు చేసి అక్కడ బాధితులకు అందజేసే ప్రయత్నం చేస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకుడు గంగారామ్, రాయలసీమ బలిజ సంఘ యువజన జిల్లా అధ్యక్షుడు తొండపునాటి రమేష్, అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ కృష్ణకుమార్, టిఎన్‌టియుసి జిల్లా అధ్యక్షుడు పోతుల లక్ష్మీనరసింహులు, తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్‌యాదవ్, కురువ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండి కాశీ విశ్వనాథ్, టిడిపి నాయకులు దరూర్ ఓబుళనాయుడు, కడియాల కొండన్న, భక్తవత్సలం నాయుడు, రాజప్ప, కరుణాకర్ నాయుడు, కొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

15న సమగ్ర శిక్ష ఉద్యోగుల సదస్సు

కరపత్రాలను విడుదల చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు

ప్రజాశక్తి-తాడిపత్రి రూరల్

ఉద్యోగ భద్రత కల్పించాలని, హెచ్‌ఆర్ పాలసీ, సమానపనికి సమాన వేతనం అమలు వంటి సమస్యల పరిష్కారానికి ఈనెల 15న సదస్సు నిర్వహించనున్నట్లు సమగ్ర శిక్ష ఉద్యోగులు, సిఐటియు నాయకులు తెలిపారు. ఈమేరకు సోమవారం స్థానిక ఎంఇఒ కార్యాలయంలో ఇందుకు సంబంధించిన వినతిపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులు, మానవ హక్కులను హరించే విధంగా కాంట్రాక్ట్ అగ్రిమెంట్ బాండ్ ఉందన్నారు. ఇందులో ఎలాంటి నోటీసు ఇవ్వకుండా, ఎలాంటి విచారణ చేపట్టకుండా, ఉద్యోగ తరపున వాదన వినకుండా ఉద్యోగం నుంచి తొలగిస్తామని అగ్రిమెంట్‌లో పొందుపరిచారన్నారు. ఇది పూర్తిగా ఉద్యోగులను భయభ్రాంతులకు గురి చేస్తోందన్నారు. ఈ అగ్రిమెంట్ బాండ్ విధానంపై ఉద్యోగులంతా పోరాడి రద్దు చేయించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ముఖ్యంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో పలు జిల్లాల్లో ఉద్యోగుల బలవంతపు తొలగింపులకు పాల్పడు తున్నారన్నారు. ఇలాంటి సంఘటనలు మనమందరం ఐక్యంగా ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల హక్కుల సాధన కోసమే జిల్లా కేంద్రంలోని గణేనాయక్ భవన్‌లో 15న సదస్సును నిర్వహించ నున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు జగన్‌మోహన్‌రెడ్డి, హనుమంతురెడ్డి, సమగ్ర శిక్ష ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

కొనసాగిన 'సత్యసాయి' కార్మికుల సమ్మె

నిరసన తెలుపుతున్న సత్యసాయి కార్మికులు

నార్పల : సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జిల్లావ్యాప్తంగా శ్రీసత్యసాయి నీటి సరఫరా పథకం కార్మికులు చేపట్టిన సమ్మె సోమవారం 19వ రోజుకు చేరుకుంది. ఇందులో భాగంగా మండల పరిధిలోని బి.పప్పూరు పంపుహౌస్ వద్ద కార్మికులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ 19 రోజులుగా సమ్మె చేస్తుంటే అధికారులు పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. దాదాపు 1370 గ్రామాలకు రక్షిత మంచినీటి సరఫరా చేసే పథకానికి నిధులు లేకుంటే ఎలా నడుస్తుందని ప్రశ్నించారు. అధికారులు వెంటనే కార్మిక సంఘాలతో చర్చలు జరిపి వేతనాలు అందించి సమ్మె విరమింపజేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జిల్లావ్యాప్తంగా ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శ్రీరాములు, చంద్రమోహన్, నరసింహులు, ధనుంజయ, ఈశ్వరయ్య, శివశంకర్, అంకన్న, శరత్‌బాబు, నాగరాజు, ప్రభాకర్ పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై పోరాటం : సిపిఎం

గుంతకల్లు : ప్రభుత్వాలు అనుసరిస్తున్న వ్యతిరేక విధానాలు ఎండగట్టి సమస్యలు పరిష్కారం కోసం ఉద్యమాలు చేసేందుకు ప్రజలను చైతన్య చేయాలని సిపిఎం పట్టణ కార్యదర్శివర్గ సభ్యుడు మారుతీప్రసాద్ పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలోని సిఐటియు కాలనీలో ఆ పార్టీ శాఖ మహాసభ శాఖ కార్యదర్శి ఖాదర్‌బాషా అధ్యక్షతన మహాసభ నిర్వహించారు. ముందుగా సిపిఎం జెండా ఆవిష్కరించి, మృతవీరులకు నివాళులర్పించారు. అనంతరం మూడేళ్లుగా ప్రజా సమస్యలపై నిర్వహించిన పోరాటాలపై సమీక్ష నిర్వహించారు. తర్వాత సిఐటియు కాలనీలో మంచి నీటి పైపులైన్లు, రోడ్లు, మురికి కాలువలు ఏర్పాటు కోసం పార్టీ సభ్యులు, ప్రజలు రాబోవు కాలంలో జరగబోయే ఉద్యమాల్లో పెద్దఎత్తున పాల్గొనాలని తీర్మానం చేశారు. అనంతరం శాఖ కార్యదర్శిగా ఖాదర్ భాషాను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఆసుపత్రి అభివృద్ధే లక్ష్యం : ఎంపిపి

కుందుర్పి : ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధే అందరి లక్ష్యమని ఆసుపత్రి కమిటీ ఛైర్మన్ ఎంపిపి కమల నాగరాజు తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని ఆసుపత్రి అభివృద్ధిపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాతశాల ఆవరణలోకి మురికినీరు వదులకుండా చర్యలు చేపట్టాలన్నారు. అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోనే కాన్పులు జరిగేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రాధాస్వామి, సర్పంచి మారుతీశ్వరరామ్మూర్తి, మహంతపురం సర్పంచి జగన్, వైద్యాధికారులు అనూషాదేవి, చాంద్‌బేగం, తహశీల్దార్ శ్రీనివాసులు, ఎంపిడిఒ లక్ష్మీనరసింహ, తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE ADDL. JUNIOR CIVIL JUDGE R.R.DISTRICT. AT: HAYATHNAGAR.
E.P.No. 31 OF 2024.

Between:
B.Subhadra and others ..... Decree Holders
And
P.Santhamma & others ... Judgment Debtors

To,
1. Smt. P.Santhamma, W/o. Late Srinivasa Rao, Aged about 72 years, Occ: Pvt.Employee, R/o. H.No.3-42, Tapovanam Colony, A.Narayanapuram Village, Ananthapur Mandal and District, A.P. ....Judgment Debtor No.1
2. P.Sankaranarayana Rao, S/o. Late P.Srinivasa Rao, Aged about 66 years, Occ: Pvt.Employee, R/o.H.No.2-347-3, New Town, Road No.3, Anantapur Town & District, A.P. ... Judgment Debtor No.2
3. Smt. Satyavathi, D/o. Late P.Srinivasa Rao, W/o. R.Veda Raja Rao, Aged about 51 years, Occ: Housewife, R/o.H.No.6-2-486, Mohammed Nagar, Anantapur Town & District, A.P. .. Judgment Debtor No.4
4. P.Sateesh Kumar, S/o. Late P.Srinivasa Rao, Aged about 42 years, Occ: Pvt.Employee, R/o. H.No.2-347, Road No.3, Anantapur Town & District, A.P. ... Judgment Debtor No.5

Please take notice that the Decree Holders have filed the above E.P. against you and another for execution and registration of sale deed in favour of the decree holders. The above E.P. is posted to 24-09-2024. You are hereby summoned to appear before the Hon'ble Court on 24-09-2024, at about 10.30 A.M. either in person or through an Advocate, failing which the matter will be decided as per law. Hence this notice.

SCHEDULE OF PROPERTY
All that part and parcel of Plot bearing No.41, admeasuring an area of 300 Sq.yds., or 250.83 Sq.mtrs., in Sy.No.61 Part, situated at Batasingaram Village and Gram Panchayath, previously Hayathnagar Revenue Mandal, presently Abdullapurmet Revenue Mandal, Ranga Reddy District and bounded by:
North : Plot No.43 South : Plot No.39
East : Plot No.40 West : 25' Wide Road
(BY ORDER OF THE COURT)
M/s.HEMANTH PRAVEEN KUMAR
Advocate & Associates
Plot No.71, Raghavendra Nagar, Hayathnagar, Hyderabad
Counsel for the Decree Holders.
Hayathnagar.
Dt: 09-09-2024

శాస్త్రీయ విజ్ఞానంతోనే సమాజాభివృద్ధి

జెవివి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గేయానంద్

గుత్తిలో పోస్టర్లను విడుదల చేస్తున్న జెవివి నాయకులు

ప్రజాశక్తి-గుత్తి

ప్రతి ఒక్కరూ శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంపొందించుకోవడం ద్వారానే సమాజాభివృద్ధి సాధ్యమని మాజీ ఎమ్మెల్సీ, జెవివి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గేయానంద్ అన్నారు. సోమవారం పట్టణంలోని రోడ్లు, భవనాల శాఖ అతిథి గృహంలో ఈనెల 14, 15వ తేదీల్లో అనంతపురంలోని జిఆర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించనున్న జెవివి రాష్ట్ర వార్షిక మహాసభలకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూఢనమ్మకాలను నమ్మరాదని, శాస్త్రీయ పరిజ్ఞానాన్ని అలవర్చుకోవాలన్నారు. ప్రజలను శాస్త్రీయంగా చైతన్యవంతులను చేసేందుకు జెవివి అనేక కార్యక్రమాలు చేపట్టిందన్నారు. రెండు రోజులపాటు జరిగే సభలకు శాస్త్రవేత్త సవ్యసాచి చటర్జీ, ఎమ్మెల్సీ లక్ష్మణరావు, బాలసుబ్రమణ్యం, కలెక్టర్ వినోద్‌కుమార్‌తోపాటు మేధావులు, విద్యావంతులు, రచయితలు, జెవివి నాయకులు హాజరు కానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెవివి రాష్ట్ర నాయకులు డాక్టర్ ఎం.రంగన్న, జిల్లా అధ్యక్షులు పి.వెంకటరామిరెడ్డి, మండల అధ్యక్షులు ఎ.రామాంజనేయులు, నాయకులు సీతారామిరెడ్డి, దేశాయి నాగరాజు, గురుశంకర్, కాశీ రావు, బాబు, యు. మల్లికార్జున, జి.రామదాసు, రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

రాయదుర్గం : జెవివి రాష్ట్ర మహాసభలు ఈనెల 14, 15 తేదీల్లో అనంతపురంలో నిర్వహించన్నట్లు జెవివి రాష్ట్ర మాజీ కార్యదర్శి మురళీధర్, జిల్లా ప్రధాన కార్యదర్శి కెంచె లక్ష్మీనారాయణ, కోశాధికారి మహమ్మద్ జిలాన్ తెలిపారు. సోమవారం స్థానిక సమైక్యాంధ్ర భవన్‌లో ఇందుకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాస్త్ర విజ్ఞాన ప్రచార సంస్థగా ఆరోగ్య, విద్యా రంగాల్లో 35 ఏళ్లుగా ప్రచారం చేస్తున్న జెవివి ప్రజల సామాజిక జీవితంలో అత్యంత ప్రభావాన్ని చూస్తున్న సంస్థగా నిలిచిందని వివరించారు. ప్రజల సహకారంతో నిర్వహించిన ఉద్యమాలు పోరాటాలు గుర్తు చేసుకుంటూ యువతను ప్రజా శాస్త్రీయ ఉద్యమాలకు దగ్గరగా చేర్చేందుకు స్ఫూర్తి నింపేందుకు ఈ మహా సభలు ఉపయోగపడతాయని చెప్పారు. ఈ సమావేశంలో జెవివి రాయదుర్గం అధ్యక్షులు ఈరన్న, కార్యదర్శి జగదీష్, యువత కన్వీనర్ రాఘవేంద్ర, అధ్యక్షుడు మన్నేష్ తదితరులు పాల్గొన్నారు.

వైసిపి పాలనంతా అరాచకమే

టిడిపి జిల్లా అధ్యక్షుడు జి.వెంకటశివుడు యాదవ్

విలేకరులతో మాట్లాడుతున్న టిడిపి జిల్లా అధ్యక్షుడు జి.వెంకటశివుడు యాదవ్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

గత ఐదేళ్ల వైసిపి పాలన అంతా అరాచకంగానే సాగిందని టిడిపి జిల్లా అధ్యక్షులు జి.వెంకటశివుడు యాదవ్ విమర్శించారు. సిఎం చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసి సంవత్సరం పూర్తయిన సందర్భంగా సోమవారం నగరంలోని జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం, సామాజిక న్యాయమే ధ్యేయంగా చంద్రబాబు పాలన చేస్తారన్నారు. అలాంటి నీతి, నిజాయితీ, చట్టబద్ధత, పారదర్శకత కలిగిన నాయకుడు చంద్రబాబును వైసిపి అధినేత జగన్ కక్షగట్టి అక్రమంగా అరెస్టు చేయించారన్నారు. దీంతో రాష్ట్రంతోపాటు దేశ, విదేశాల్లో ఉండే ప్రజలు తీవ్రంగా ఖండించారన్నారు. దేశంలోని అన్ని రాజకీయ పార్టీలు సంఘీభావం ప్రకటించాయన్నారు. దాదాపు 70 దేశాల్లో సంఘీభావ ప్రదర్శనలు చేశారని గుర్తుచేశారు. ఎట్టకేలకూ అక్రమ అరెస్టును ముగించుకుని చంద్రబాబు విడుదలైన రోజు రాజమండ్రి నుంచి విజయవాడ చేరడానికి రాత్రంతా జనం జాగారం చేసి రోడ్లపై నిలబడి సంఘీభావం తెలిపారంటే ఆయనకు ప్రజల్లో ఉన్న ఆదరణ తెలుస్తుందన్నారు. వైసిపి అవినీతి, అరాచకాలు, అక్రమ అరెస్టులకు నిరసనగా తెలుగు ప్రజలు చరిత్రలో నిలిచిపోయేలా వైసీపీని కేవలం 11 సీట్లకు పరిమితం చేసి కూటమికి పట్టం కట్టారన్నారు. ప్రజల నమ్మకాన్ని వమ్ముచేయకుండా చంద్రబాబు కూడా సువర్ణ పాలనను అందిస్తున్నారన్నారు. ఈ సమావేశంలో టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఆలం నరసానాయుడు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జి.అదెన్న, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు జిరాయత్ గౌస్‌మొద్దీన్ పాల్గొన్నారు.

క్షణికావేశంలో తొందరపాటు నిర్ణయం సరికాదు..

మానసిక వైద్యునిపుణులు ఎండ్లూరి ప్రభాకర్ - నేడు ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవం

ప్రజాశక్తి-అనంతపురం

క్షణికావేశానికి లోనుకాకుండా క్షణం ఆలోచిస్తే ఎలాంటి సమస్యకు అయినా పరిష్కారం లభిస్తుంది.. అంతేగాని తొందరపాటు నిర్ణయం ఎవరికీ మంచిది కాదని మానసిక వైద్యనిపుణులు యండ్లూరి ప్రభాకర్ అన్నారు. ప్రపంచ ఆత్మహత్య నివారణ దినోత్సవం సందర్భంగా ప్రజాశక్తితో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో రోజురోజుకూ ఆత్మహత్యలు పెరిగిపోతున్నాయన్నారు. ఎన్‌సిఆర్‌బి లెక్కల ప్రకారం ప్రతి లక్షమందిలో 12.4 శాతం మంది ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. 2021 గణాంకాలతో పోలిస్తే 4.2శాతం పెరిగిందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో 2021కి 2022తో పోలిస్తే 10.4శాతం పెరిగాయన్నారు. ఇందులో 15 నుంచి 39 ఏళ్ల మధ్య వయస్సు వారే ఎక్కువ అన్నారు. అందులో కూడా పురుషుల సంఖ్య ఎక్కువగా ఉందన్నారు. చావు సమస్యకు పరిష్కారం కాదన్నారు. ఒత్తిడిని అధిగమించి ఆత్మస్థైర్యంతో నిలబడాలని పిలుపునిచ్చారు. జీవితంలో వైఫల్యం, నిరుద్యోగం, కుటుంబ సమస్యలు, ఆర్థిక ఇబ్బందులు, ఆత్మన్యూనత .. ఏదైనా కావచ్చు. నిరాశ, నిస్సహాయత తారాస్థాయికి చేరినప్పుడు భవిష్యత్తు అంధకారంగా అనిపించి, క్షణికావేశంలో కొందరు తీసుకునే నిర్ణయాలే ఆత్మహత్యలకు కారణం అవుతున్నాయన్నారు. అయితే ఆత్మస్థైర్యంతో సమస్యలు అధిగమిస్తే, జీవితాన్ని గెలవొచ్చని సూచించారు.

తాగునీటి సమస్య పరిష్కారం

నార్పల : ఎమ్మెల్యే బండారు ఆదేశాల మేరకు టిడిపి నాయకులు సోమవారం మండల కేంద్రంలో రెండు బోర్లు వేసి నీటి సమస్యను పరిష్కరించారు. మండల కేంద్రంలోనికోటవీధి, ఉద్దిబావి చేను, దుగుమర్రి రోడ్డు, మెయిన్ రోడ్డు, బస్టాండ్ మెయిన్‌రోడ్డు, గారబావి కొట్టల కాలనీల్లో నీటి సమస్య ఉన్నట్లు స్థానికులు గతంలో ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఇందుకు స్పందించిన ఎమ్మెల్యే నూతన బోర్లు వేసేందుకు అనుమతి ఇవ్వడంతో స్థానిక నాయకులు బోర్లు వేయించారు. దీంతో పుష్కలంగా నీరు పడినట్లు టిడిపి నాయకులు తెలిపారు. దీంతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

ఎంపిడిఒ కార్యాలయానికి చేతిపంపు సామగ్రి

నార్పల : మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయానికి సోమవారం చేతిపంపు సామగ్రి చేరింది. ఇందులో భాగంగా సోమవారం ఇందుకు సంబంధించిన సామగ్రిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ దివాకర్, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ రవీంద్రనాథ్‌రెడ్డి మాట్లాడుతూ మండల వ్యాప్తంగా నీటి ఎద్దడి ఉన్న గ్రామాల్లో చేతిపంపులు రిపేరు చేయడంతో పాటు నూతన బోర్లు వేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇఒఆర్‌డి శైలజారాణి, అడ్మినిస్ట్రేషన్ అధికారిణి ఉమాదేవి, మేజర్ పంచాయతీ కార్యదర్శి అశ్వర్థనాయుడు పరిశీలించారు.

నీటి కోసం పంచాయతీ కార్యాలయం ముట్టడి

నార్పల : తాగునీటి సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం మండల పరిధిలోని పులసలనూతల గ్రామస్తులు పంచాయతీ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొద్దికాలంగా గ్రామంలో తాగునీటి సమస్య తీవ్రమైందన్నారు. కనీసం తాగడానికి కూడా నీరు లేని పరిస్థితి నెలకొందన్నారు. సమస్య పరిష్కరించాలని అధికారులు, ప్రజాప్రతినిధులకు ఎన్నిసార్లు విన్నవించినా ఫలితం లేకుండా పోయిందన్నారు. చేసేదిలేక పంచాయతీ కార్యాలయం వద్దకు వచ్చామన్నారు. కావున ఉన్నతాధికారులు స్పందించి తాగునీటి సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వెంటనే స్పందించిన సర్పంచి సుప్రియ, పంచాయతీ సెక్రటరీ అశ్వర్థమనాయుడు గ్రామంలోని మోటార్లకు మరమ్మతులు చేయించారు.

కళాకారులకు సినీ అవకాశం

రాయదుర్గం : శ్రీసాయి లక్కీ క్రియేషన్స్ బ్యానర్‌పై నిర్మించనున్న ప్రొడక్షన్ నెంబర్-2 'ఉగ్రుడు' సినిమాలో నటించేందుకు స్థానిక కళాకారులకు అవకాశం కల్పించనున్నట్లు బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి, సినీ నిర్మాత చిందనూరు నాగరాజు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సినిమాలో నటించేందుకు ఇదివరకే కొందరిని ఎంపిక చేశామని, మరికొందరికి అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు. ఆసక్తి ఉన్న కళాకారులు హైదరాబాద్‌లోని రోడ్ నెంబర్ 21, జూబ్లీహిల్స్‌లో న్న తమ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు. మరిన్ని వివరాలకు తమ మేనేజర్ బెల్డోన్‌రాజు ఫోన్ నెంబర్ 94419 50897ను సంప్రదించాలని కోరారు.

సీజనల్ వ్యాధుల నివారణ ర్యాలీ

బొమ్మనహాల్ : సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పిస్తూ సోమవారం మండల కేంద్రంతోపాటు ఉద్దేహాల్, కల్లుహోళ, నేమకల్లు, దర్గాహొన్నూరు, శ్రీధర్‌ఘట్ట, దేవగిరి, దోవిందవాడ, బొల్లనగుడ్డం గ్రామాల్లో వైద్యసిబ్బంది సీజనల్ వ్యాధులపై అవగాహన ర్యాలీలు నిర్వహించారు. ఇందులో భాగంగా పరిసరాల పరిశుభ్రత, ఆహారంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

చిన్నారి వైద్యఖర్చులకు 'అమ్మ' ఆర్థికసాయం

చెక్కు అందజేస్తున్న రమణారెడ్డి

అనంతపురం : నగరంలోని ఆదర్శ కాలనీలో నివసిస్తున్న లక్ష్మీదేవికి ముగ్గురు సంతానం. రెండేళ్ల క్రితం భర్త వదిలేసి వెళ్లాడు. దీంతో కుటుంబ భారం ఆమెపైనే పడింది. ఈనేపథ్యంలో తన ముగ్గురు పిల్లల్లో రెండవ అమ్మాయి రోహిణికి లివర్ సమస్య వచ్చింది. బెంగళూరులోని ఓ ఆసుపత్రిలో చికిత్స చేయించగా లివర్‌తోపాటు పేగులు ఇన్ఫెక్షన్ అయ్యాయని, ఇందుకు వైద్య ఖర్చు సుమారు రూ.4 లక్షల వరకూ ఖర్చు అవుతందని చెప్పారు. ఈ విషయం అమ్మ సంస్థ అధ్యక్షుడు తరిమెల రమణారెడ్డికి తెలియడంతో తక్షణమే వైద్యసాయం కోసం రూ.3.50లక్షల చెక్కును సంస్థ తరపున ఆసుపత్రికి అందజేశారు. తర్వాత ఆమె ఖర్చులకు రూ.50వేలు అందించారు. తమకు సాయం చేసిన తరిమెల రమణారెడ్డికి రోహిణి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

14 నుంచి విధుల బహిష్కరణ

తహశీల్దార్‌కు తాగునీటి సరఫరా కార్మికుల సమ్మె నోటీస్

ప్రజాశక్తి-ఉరవకొండ

9 నెలల పెండింగ్ వేతనాలతోపాటు 25 నెలలకు సంబంధించి ఇపిఎఫ్ మొత్తాలను ఈనెల 13వ తేదీలోపు చెల్లించకపోతే 14వ తేదీ నుంచి విధులు బహిష్కరించి సమ్మెకు వెళ్తామని ఉరవకొండ ఆర్‌డబ్ల్యుఎస్ పథకంలో పని చేస్తున్న తాగునీటి సరఫరా కార్మికులు హెచ్చరించారు. ఈమేరకు సోమవారం ఉరవకొండ తహశీల్దార్‌తోపాటు ఆర్‌డబ్ల్యుఎస్ డిఇకి కార్మికులు సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ 24ఏళ్లుగా చాలీచాలని జీతాలతో పని చేస్తున్నప్పటికీ కనీస వేతనాలు ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. పెరిగిన నిత్యావసర ధరలను దృష్టిలో ఉంచుకుని కార్మికులకు న్యాయం చేయాలని కోరారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పెండింగ్ వేతనాలు చెల్లించడంతోపాటు పిఎఫ్ సొమ్మును చెల్లించాలని, లేనిపక్షంలో ఈనెల 14 నుంచి సమ్మెలోకి వెళ్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక యూనియన్ నాయకులు మల్లికార్జున, రామాంజనేయులు, రాజశేఖర్, సాదిక్, శ్రీనివాసులు, ఉమాపతి,పెన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులు ఆరోగ్య సూత్రాలు పాటించాలి

ఉరవకొండ : గర్భిణులు వైద్యుల ఆరోగ్య సూత్రాలు పాటించాలని వైద్యాధికారి వెంకటేష్‌నాయక్ సూచించారు. ప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం మండల పరిధిలోని రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన క్యాక్రమంలో ఆయన మాట్లాడుతూ గర్భిణులు తప్పనిసరిగా నెలనెలా వైద్యపరీక్షలు చేయించుకోవాలన్నారు. కాగా భ్రూణహత్యలకు పాల్పడరాదన్నారు. భ్రూణహత్యలకు పాల్పడితే జైలుశిక్ష తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఒ నాగరంగయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్ఎండి షఫీ, సూపర్‌వైజర్లు శేఖర్, స్వర్ణలత, సిహెచ్‌ఓలు భవాని, భారతి, నాగసురేఖ, రూప, ల్యాబ్ టెక్నీషియన్ రాణి, ఫార్మాసిస్ట్ మంగమ్మ, స్టాఫ్‌నర్సులు సునీత, జినాతున్నీసా, ఏఎన్ఎంలు పద్మావతి, కోమల చాముండేశ్వరి, అనూషా, లలిత, సలీమా, తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్‌పై అవగాహన

రాయదుర్గం : రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ సంస్థ, మాస్ ఎడ్యుకేషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పట్టణంలోని రాణిసత్రం బస్టాండ్‌లో ఆటో, బస్, టాక్సీ డ్రైవర్లకు ఎయిడ్స్‌పై సోమవారం అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా ఎచ్ఐవి, ఎయిడ్స్‌కు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమములో మాస్ ఎడ్యుకేషన్ ప్రాజెక్టు మేనేజర్ నీలకంఠ, అకౌంటెంట్ లోకేష్, ప్రభుత్వాసుపత్రి ఐసిటిసి కౌన్సిలర్ కె.కృష్ణమూర్తి, ల్యాబ్ టెక్నీషన్ అల్తాఫ్, సచివాలయ సంక్షేమ కార్యదర్శి శ్రీనివాసులు, విహన్, సిబ్బంది శివ పాల్గొన్నారు.

11న ఆటల పోటీలు

ఉరవకొండ : మండల, నియోజకవర్గ స్థాయిల్లో పాఠశాలల విద్యార్థులకు ఈనెల 11న ఆటల పోటీలు నిర్వహించనున్నట్లు మండల విద్యాశాఖ అధికారులు ఈశ్వరప్ప, రమాదేవి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల స్థాయి పోటీల్లో అండర్-14, అండర్-17 స్థాయిలో ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, అథ్లెటిక్స్, చెస్, బాడ్మింటన్ వంటి పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఈనెల 17, 18వతేదీల్లో నియోజకవర్గ స్థాయి పోటీలు ఉంటాయన్నారు.

ఐఎబి నిర్వహించాలి : ఎమ్మెల్సీ

ఉరవకొండ : ఇరిగేషన్ అడ్వయిజరీ బోర్డు వార్షిక మీటింగ్‌ను వెంటనే నిర్వహించాలని శాసనమండలి ప్రివిలేజ్ కమిటీ ఛైర్మన్ ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రైతులు సకాలంలో పంటలు వేసుకోవడానికి వీలుగా నీటి కేటాయింపులు ఎంతమేరకు జరుగుతాయో, ప్రాజెక్టుల్లో నీటి లభ్యత ఎంత మేరకు ఉందో నిర్ణయించి, అందుకు సరిపడా రైతులు పంటలు సాగు చేసుకునేందుకు వీలుగా ప్రతిఏటా ఆగస్టు నెలలోనే వార్షిక ఇరిగేషన్ అడ్వయిజరీ బోర్డు మీటింగ్ నిర్వహించేవారన్నారు. అయితే ప్రభుత్వం ఇంత వరకు ఐఎబి మీటింగ్ నిర్వహించకపోవడం శోచనీయమన్నారు. తద్వారా జిల్లాకు సాగునీటి కోసం ఏకైక వనరుగా ఉన్న హెచ్‌ఎల్‌సికి నీరు ఎప్పుడు వదులుతారో తెలియక రైతులు పంటలు సాగు చేసుకోలేకపోతున్నారన్నారు. వెంటనే ఐఎబి మీటింగ్ నిర్వహించి నీటి వనరుల కేటాయింపు ఎంత కాలం వరకూ ఉంటుందో చెబితే అందుకు అనుగుణంగా రైతులు పంటలు సాగు చేసుకునే వీలు ఉంటుందన్నారు. కాబట్టి వెంటనే ఐఎబి మీటింగ్ నిర్వహించాలని ఎమ్మెల్సీ డిమాండ్ చేశారు.

ప్రత్యామ్నాయ విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలి

ఉరవకొండ : రాష్ట్ర ప్రభుత్వం 80 శాతం సబ్సిడీతో పంపిణీ చేస్తున్న ప్రత్యామ్నాయ విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి శుభకర్ తెలిపారు. సోమవారం మండల పరిధిలోని షేక్షానిపల్లి గ్రామం రైతు సేవాకేంద్రంలో రైతులకు ప్రత్యామ్నాయ విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 80శాతం రాయితీపై ఉలవ విత్తనాలను అందజేస్తున్నట్లు తెలిపారు. వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆర్‌ఎస్‌కె సిబ్బంది చిక్కన్న, గ్రామ రైతులు నరిసెట్టి చలపతి, గుర్రం నరేష్, గుర్రం జయన్న, గుర్రం.లోకన్న, రైతులు పాల్గొన్నారు.

జిల్లాకు 750 మెట్రిక్ టన్నుల ఎరువులు రాక

అనంతపురం : జిల్లాకు 750 మెట్రిక్ టన్నుల ఐపీఎల్ కంపెనీ ఎరువులు సోమవారం స్థానిక ప్రసన్నయపల్లికి వచ్చినట్లు అనంతపురం ఎడిఎ ఎం.రవి తెలిపారు. ఇందులో 400 మెట్రిక్ టన్నుల ఎంఓపి ఎరువులు, 16:16:16. 350 మెట్రిక్ టన్నులు వచ్చాయన్నారు. వీటిని పరిశీలించి కంపెనీ గోదాములకు తరలించామన్నారు.

కళ్యాణదుర్గం రూరల్ సిఐగా వంశీకృష్ణ

కళ్యాణదుర్గం : రూరల్ సిఐగా వంశీకృష్ణ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఎన్నికల నిబంధనలో భాగంగా ఇక్కడ పనిచేస్తున్న చంద్రశేఖర్ ఇటీవల బదిలీపై వెళ్లగా విఆర్‌లో ఉన్న వంశీకృష్ణ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఉంచి శాంతి భద్రతల పరిరక్షణ కోసం అహర్నిశల కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

కంపచెట్లు, ముళ్లపొదల తొలగింపు

గుత్తి : మండలంలోని పుల్లేటి ఎర్రగుడి గ్రామంలోని ఎస్టీ కాలనీలో కంపచెట్లు, ముళ్లపొదలను బుధవారం తొలగించారు. నివాసాల మధ్య అవి ఏపుగా పెరిగి కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని సర్పంచి పాపన్న స్థానిక ఎమ్మెల్యే గుమ్మనూరు జయరామ్ సోదరుడు నారాయణ దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన ఆదేశాల మేరకు టిడిపి నాయకులు ఎంకె.చౌదరి, జక్కలచెరువు ప్రతాప్, బేతాపల్లి శీనా సహకారంతో జెసిబి ద్వారా కంపచెట్లు, ముళ్లపొదలను తొలగించారు. అలాగే గ్రామ సమీపంలో ఉన్న వర్మి కంపోస్ట్ యార్డ్ వద్ద కంపచెట్లను తొలగించి శుభ్రం చేశారు.

వరద బాధితులకు ఆహారం అందజేత

గుత్తి : వరద ప్రభావిత ప్రాంతాల్లో పౌర సరఫరాల అధికారులు బాధితులకు సోమవారం ఆహార పొట్లాలను అందజేశారు. ఇటీవల కురిసిన వర్షాలకు విజయవాడలోని పలు ప్రాంతాలు అతలాకుతలమై అవస్థలు పడుతున్న వరద బాధితుల ఆకలి తీర్చేందుకు అక్కడికి అధికారులు వెళ్లారు. అన్నమయ్య జిల్లా పౌర సరఫరాల అధికారి రఘురాం, మన్యం జిల్లా పౌరసరఫరాల అధికారి శివప్రసాద్, అనంతపురం జిల్లా ఏఎస్‌ఓ జగన్, జిల్లాకు చెందిన ఏడుగురు సివిల్ సప్లయ్ డిప్యూటీ తహశీల్దార్లు కలిసి వాహనాల్లో భోజనం పాకెట్లు తీసుకెళ్లారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి బాధితులకు భోజనం పొట్లాలను పంపిణీ చేశారు.

విరాళాల సేకరణ

రాయదుర్గం రూరల్ : స్థానిక కెటిఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, ఎన్‌సిసి క్యాడేట్లు విజయవాడ వరద బాధితుల సహాయార్థం సోమవారం విరాళాలుసేకరించారు. ఇందులో భాగంగా పట్టణంలోని విద్యాసంస్థలు, వ్యాపార సంస్థలు, ప్రజల నుంచి వారంరోజులపాటు విరాళాలు సేకరించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సిసి సిటిఒ కిరణ్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు కోదండరాములు, దొడ నాగప్ప, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

యువతి అనుమానాస్పద మృతి

భర్త, అత్తమామలే చంపారని తల్లిదండ్రుల ఆరోపణ

మృతిచెందిన నందిని

రాయదుర్గం : గుమ్మఘట్ట మండలం పూలకుంట గ్రామానికి చెందిన నందిని (20) అనుమానాస్పద స్థితిలో మృతిచెందింది. వివరాల్లోకి వెళ్తే.. గుమ్మఘట్ట మండలంలోని గోనబావి గ్రామానికి చెందిన పూలచెర్ల రామాంజనేయులు, నాగమ్మ కుమార్తె నందినికి ఇదే మండలంలోని పూలకుంట గ్రామానికి చెందిన పద్మక్క కుమారుడు నగేష్‌తో నాలుగు నెలల క్రితం వివాహమైంది. నగేష్ కేబుల్ గుంతలు తవ్వే పని చేసేవాడు. ఈనేపథ్యంలో అత్తింట్లో మనస్పర్థలు రావడంతో నందిని పుట్టింటికి వెళ్లింది. అనంతరం పెద్ద మనుషులు పంచాయితీ చేయడంతో రెండు నెలల క్రితం తిరిగి మెట్టినింటికి వచ్చింది. కాగా సోమవారం తెల్లవారుజామున నందిని అపస్మారక స్థితిలో ఉండటంతో రాయదుర్గం ఆసుపత్రికి తీసుకెళ్తున్నామని నగేష్ చిన్నాన్న తమకు సమచారం అందించారని మృతురాలి బంధువులు వాపోయారు. అయితే అప్పటికే ఆమె మృతిచెందిందని వైద్యులు చెప్పారన్నారు. తమ కూతురిని భర్త నగేష్, అత్త పద్మక్క కొట్టి చంపి ఉంటారని అనుమానం వ్యక్తం చేశారు. ఇకపోతే మృతురాలి కుటుంబ సభ్యులు పెద్దఎత్తున రాయదుర్గంలోని ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకోవడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. మృతురాలి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని గుమ్మఘట్ట పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు రాయదుర్గం రూరల్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ వెంకటరమణ దర్యాప్తు చేస్తున్నారు.

పోలీసుల అదుపులో గంజాయి విక్రేతలు

వివరాలు వెల్లడిస్తున్న సిఐ కె.శాంతిలాల్

అనంతపురం క్రైం : గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను ఆదివారం స్థానిక త్రీటౌన్ పోలీసులు అరెస్టు చేసినట్లు సిఐ కె.శాంతిలాల్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు..కూడేరు మండలం చోళసముద్రం గ్రామానికి చెందిన బద్దిపూటి శ్రీధర్, గుండారపు నాగరాజును అరెస్టు చేసి 4,400 గ్రాముల గంజాయి, రూ.30,500 నగదు, 2 సెల్‌ఫోన్లు, డబ్ల్యాబి-20 ఏజీ 4052 నెంబర్ టాటా జెస్ట్ కారు, బంగారు చైన్, రెండు ఉంగరాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. శ్రీధర్ నగరంలోని పాతవూరు మునిసిపల్ కాంప్లెక్స్‌లో టెంకాయల మండీ వ్యాపారం చేస్తుంటాడు. సంపాదించిన డబ్బులు జల్సాలకు సరిపోక గంజాయి అమ్మి సులువుగా డబ్బు సంపాదించాలని భావించాడు. దీంతో శ్రీధర్ తన షాపునకు మన రాష్ట్రంలోని రాజమండ్రి, అమలాపురం, తమిళనాడు, కేరళ రాష్ట్రాల నుంచి టెంకాయల లోడులు తెప్పిస్తుంటాడు. అలా గంజాయి వ్యాపారం చేసే రాజమండ్రికి చెందిన కారు డ్రైవర్ ప్రసాద్‌తో గంజాయిని కొని టెంకాయల మధ్యలో గంజాయి పెట్టి నగరానికి తెచ్చేవాడు. అలా తెచ్చిన గంజాయిని చిన్న చిన్న పాకెట్లుగా చేసి తన గ్రామానికే చెందిన వరుసకు అన్న అయిన గుండారపు నాగరాజుతో కలిసి అధిక ధరలకు విక్రయిస్తున్నారు. ఈనేపథ్యంలో ఆదివారం తన కారులో గంజాయిని తీసుకెళ్తూ పెట్రోల్ కోసం బళ్లారి బైపాస్‌లోని ఎంజీ పెట్రోల్ బంక్ వద్ద ఆగారు. పక్కా సమాచారంతో ఎస్పీ పి.జగదీష్ ఆదేశాలతో అనంతపురం డీఎస్పీ ప్రతాప్ పర్యవేక్షణలో ఎస్ఐ జి.గోపాలుడు తమ సిబ్బందితో కలిసి నిందితులను అరెస్టు చేసినట్లు తెలిపారు.

అక్షర బడిలో.. టీచరమ్మలు

వార్త 7లో

ప్రజాశక్తి
తెలుగు దినపత్రిక
విద్యాదర్శిని
ప్రత్యేక సంచిక
హిందూపురం, శ్రీ సత్యసాయి జిల్లా.
8 పేజీలు | మంగళవారం | 10-09-2024

విజ్ఞాన భాండాగారాలు

లోటస్ విద్యాసంస్థలు

వార్త 4లో

ప్రజాశక్తి అప్రతిహత ప్రస్థానం

ప్రజల గొంతు.. ప్రజాశక్తి. అక్షర తూటాలతో అవినీతి, అక్రమాలను చీల్చిచెండాడుతూ, ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొడుతూ సమాజ మార్పునకు కృషి చేసిన ఘనత ప్రజాశక్తి దక్కించుకుంది. అందుకే అది ప్రజల పత్రికగాను, కార్మిక, కష్టజీవుల పత్రికగాను గుర్తింపు పొందింది. అందుకే ఈ పత్రికకు అడుగడుగునా జన సహాయం అందుతూనే ఉంది. వార పత్రిక నుంచి దిన పత్రికగా, ఆ తరువాత టాబ్లాయిడ్, అనంతరం కలర్ పత్రికగా ఆవిర్భవించింది. ప్రతి రోజూ ప్రత్యేక శీర్షికలతో ప్రజలను ఆకట్టుకుంటూ దినదినాభివృద్ధి చెందుతోంది. దీనిలో భాగంగానే పత్రిక అంచెలంచెలుగా ఎదుగుతూ నేడు 44వ వార్షికోత్సవం నిర్వహించుకుంటోంది. ఈ నేపథ్యంలో ప్రజాశక్తి ప్రస్థానాన్ని గుర్తు చేసుకుందాం. ....

వార్త 6లో

విజేతల ప్రపంచం

సువర్ణ భారతి జూనియర్ కళాశాల

రైల్వే రోడ్డు, నేతాజి నగర్, హిందూపురం, సెల్:9493732620,9492936514

దీక్ష (సువర్ణ భారతి) జూనియర్ కళాశాల, పూలకుంట

లోటస్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్, పూలకుంట

సువర్ణ భాతి నీట్ మరియు ఐ.టి.ఐ అకాడమి పూలకుంట

లోటస్ పబ్లిక్ స్కూల్, జిటీఎం లే ఔట్, కొల్లకుంట, హిందూపురం. ఫోన్:891625749, 9440005039,

బైపిసి విద్యార్థులకు లాంగ్ టర్మ్ నీట్ విద్యాబోధన-మమ్మల్ని నమ్మండి మీ పిల్లలకు MBBS Seat గ్యారెంటి మాది ఎంతో మంది విద్యారులను D0ctor లుగా మార్చిన అదాపక బ్ంందం.

కళాశాల ప్రత్యేకతలు :

ప్రారంభించినప్పటినుండి రాష్ట్రస్థాయి ర్యాంకులతో దూసుకుపోతున్న విశిష్ట విద్యాసంస్థ

- ప్రారంభం నుంచి జెఇఇ మెయిన్స్ ఎంసెట్, నీట్ కోచింగ్.
- డిజిటల్ క్లాసస్‌తో విద్యాబోధన, డే స్కాలర్ విద్యార్థలకు నైట్ స్టడీ అవర్స్.
- బాలబాలికలకు ప్రత్యేక హాస్టల్ వసతి, సీనియర్ అధ్యాపకుల పర్యవేక్షణలో స్టడీ అవర్స్.
- హాస్టల్ విద్యార్థులకు ఇంటి వాతావరణాన్ని మైమరిపించే రుచి, శుచికరమైన భోజనంతోపాటు మినరల్ వాటర్ సౌకర్యం.
- ప్రతి మూడు నెలలకు ఒకసారి విద్యార్థుల పురోభివృద్ధిపై తల్లిదండ్రులతో సమావేశం.
- వారాంతరపు సమ్మిలిత పరీక్షలు నిర్వహించి తల్లిదండ్రులకు విద్యార్థుల ప్రోగ్రెస్ రిపోర్ట్‌ను ఎస్ఎంఎస్ ద్వారా తెలియపరుచుట.
- ప్రతి తరగతి గదిలో పరిమిత సంఖ్యలో విద్యార్థులు. పట్టణ, పరిసర ప్రాంతాల విద్యార్థుల సౌకర్యార్థం బస్సు సౌకర్యం కలదు.
- ఉత్తమ విద్యాబోదన, క్రమశిక్షణ, వ్యక్తిగత శ్రద్ధ, నైతిక విలువలతో కూడిన విద్య సువర్ణభారతి దీక్ష బాలికల కళాశాలకే సాధ్యం.

బి.నీలకంఠారెడ్డి, ఎం.ఎస్.సి., ఎంఫిల్, చైర్మన్: సువర్ణ భారతి విద్యాసంస్థలు
విజయలక్ష్మి, వైస్ ప్రెసిడెంట్: సువర్ణ భారతి కళాశాల
టి.అనిల్ కుమార్, కళాశాల పరిపాలన అధికారి
వై.రవింద్రనాథ్‌రెడ్డి, ఎం.ఎస్.సి., బి.ఇడి., ప్రిన్సిపాల్

విలువలకు పట్టం... నాణ్యతలో నిత్యం... విద్యలో విభిన్నం... లోటోస్ ఎక్సలెన్స్ స్కూల్ అద్భుత సృష్టి

LOTUS SCHOOL OF EXCELLENCE
I.I.T- J.E.E., & NEET FOUNDATION CAMPUS
PULAKUNTA, HINDUPUR, ANANTAPUR, DT. PHONE: 9491007544.

- అనుభవజ్ఞులైన ఉపాధ్యాయ బృందంచే విద్యను బోదించడం.
- ఒత్తిడిలేని ఉల్లాసబరిత విద్యావిధానం, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి.
- ప్రతి వారం స్లిప్ టెస్టులు నిర్వహించి పిల్లల ప్రగతిని తల్లిదండ్రులకు తెలియజేయుట
- ఎల్‌కెజి, యుకెజిలలో ఆడియో,విడియో విధానంలో విద్యాబోదన, వీరి పై ప్రత్యేక శ్రద్ధ.
- అన్ని తరగతులకు డిజిటల్ విద్యా బోధన.
- అత్యాధునికమైన కంప్యూటర్ ల్యాబ్, సైన్స్ ల్యాబ్, రోబోటెక్ ల్యాబ్‌లతో విద్యార్థులకు శిక్షణ
- పిల్లల మానసిక, శారీరక వికాసానికి గేమ్స్ మరియు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించుట
- అహ్లాదకరమైన వాతావరణం, సువిశాల ఆట స్థలం.



పి.పి. సతీష్‌కుమార్, ఎం.ఏ., బి.ఇడి., ప్రిన్సిపాల్
ప్రజీత్‌రెడ్డి, పాఠశాల డైరెక్టర్
బి. సూర్యనారాయణ, ఎం.ఏ., బి.ఈడి., ప్రిన్సిపాల్

99.58%
H.T.No:240310852509
B.Ganga Shyam Reddy



94.86%
Indra Vamsi



99.73%
T.Ganesh

2024 వ సంవత్సరంలో విడుదులైన జెఈఈ మెయిన్స్ ఫలితాలలో 99.73 99.58 94.86 వంటి పర్సేంటెల్ తో పాటు మొత్తం 24 మంది విద్యార్థులలో 12 మంది విద్యార్థులు జెఈఈ అడ్వాన్స్ కి ఎంపికై హిందూపురం చరిత్రలో ఎవరూ ఇంత వరకు సాధించలేని ఫలితాలను సాధించారు. ఇంటర్ మిడియట్‌లో రాష్ట్ర, జిల్లా స్థాయిలో ప్రథమ, ద్వితీయ శ్రేణి మార్కులు సాధించడంతో పాటు అత్యధిక ఉత్తీర్ణత శాతాన్ని సాధించి అందరి మన్ననలను పొందిన ఏకైక కళాశాల దాదాపు 25 సంవత్సరాలకు పైగా అద్యాపక వృత్తితో పాటు జెఈఈ మెయిన్స్, జెఈఈ అడ్వాన్స్ పరీక్షలకు శిక్షణ ఇవ్వటంలో పేరు, ప్రఖ్యాతలు సాధించి బి.నీలకంఠ రెడ్డి ఎం.ఎస్.సి, ఎం.ఫీల్ గారిచే 2012లో స్థాపించిన విద్యా సంస్థ సువర్ణ భారతీ జూనియర్ కళాశాల. అనంతపురం అంచెలంచెలుగా దీక్షా జూనియర్ కళాశాల, లోటస్ సిబిఎస్ఈ స్కూల్, లోటస్ పబ్లిక్ స్కూల్ లను స్థాపించి, హిందూపురం పట్టణంతో పాటు పరిసర ప్రాంత విద్యార్థులకు తక్కువ ఫీజుతో కార్పొరేట్ స్థాయికి మించి విద్యనందిస్తు అందరి మన్ననలను పొందుతున్న విద్యా సంస్థలు సువర్ణ భారతీ జూనియర్ కళాశాల, లోటస్ పాఠశాలు.

'సువర్ణ భారతి'లో అసాధారణ ఫలితాలు

బాలయేసు జూనియర్ కళాశాల

కార్పొరేట్ కన్న మిన్నగా విద్యా బోధన
ఐఐటి, నీట్, ఎంసెట్, జెఇఇలకు అత్యుత్తమ శిక్షణ
కళాశాల వ్యవస్థాపక అధ్యక్షులు నీలకంఠారెడ్డి

ప్రజాశక్తి-హిందూపురం

ఇంటర్ విద్యకోసం హిందూపురం పట్టణంతో చుట్టు పక్కల ప్రాంతానికి చెందిన విద్యార్థులు విజయవాడ, నెల్లూరు, విశాఖపట్నం, తిరుపతి, హైదరాబాద్ తదితర సుదూర పట్టణాలకు పిల్లలను చేర్చి, తల్లిదండ్రుల ఇబ్బందులు పడుతున్నారు. దూరపు కొండలు నునుపు అనే నానుడిని తక్కువ సమయంలో గ్రహిస్తున్నారు. కార్పొరేట్ కళాశాల్లో ఇబ్బంది కరమైన పరిస్థితులు కారణంగా ఆ పిల్లలు పడుతున్న బాధలను గుర్తించి తల్లిదండ్రులు కలత చెందుతున్నారు. ఈ నేపథ్యంలో అధ్యాపక వృత్తిలో సుధీర్ఘ అనుభవం ఉన్న నీలకంఠ రెడ్డి దీనిని గుర్తించి హిందూపురం పట్టణంలో సువర్ణ భారతి జూనియర్ కళాశాలను స్థాపించి, అతనితో పాటు మంచి అనుభవం ఉన్న అధ్యాపకులతో కార్పొరేట్ విద్యా సంస్థలకు మిన్నగా తమ కళాశాలలో విద్యార్థులకు విద్యనందిస్తున్నారు. పూలకుంట వద్ద ప్రత్యేక కళాశాలను ఏర్పాటు చేసి కేంద్ర ప్రభుత్వ అనుమతులు పొంది, జాతీయ విద్యా విధానంతో సువర్ణభారతి కళాశాలను స్థాపించి ఇంటర్ విద్యతో పాటు నీట్, జెఇఇ తదితర ఉన్నత చదువుల కోసం కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఎంట్రెన్స్ పరీక్షల కోసం ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. దీంతో ఈ ఏడాది జాతీయ స్థాయిలో నిర్వహించిన జెఇఇ పరీక్షల్లో అత్యంత ప్రతిభ కనబర్చుతున్నారు. గగన్ శ్యామ్ రెడ్డి 99.58 శాతం మార్కులను సాధించి అత్యంత ప్రతిభ కనబర్చినారు. గగన్ శ్యామ్ రెడ్డి ఏకంగా జాతీయ స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచారు. ఇంద్ర వంశీ 94.86, సారిక 88.58, జలశ్రీ 83.08, రక్షిత 82.95, మనోజ్ 86.07, మానస 81.77, అశ్విని 81 శాతం మార్కులు సాధించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన ఎంసెట్ ఫలితాల్లో సైతం గగన్ శ్యామ్ రెడ్డి 875 ర్యాంక్ సాధించారు. ఇలా పరీక్షలు ఏవైనా సువర్ణ భారతి విద్యార్థులు జాతీయ, రాష్ట్ర స్థాయిలో మంచి మార్కులు, ర్యాంకులు సాధించి కళాశాల పేరును నలు దిశలా చాటుతున్నారు. ఇక ఇంటర్ ఫలితాల్లో సైతం కళాశాల విద్యార్థులు రాష్ట్ర, జిల్లా స్థాయిలో మంచి మార్కులను సాధించారు.

కళాశాల ప్రత్యేకతలు

సువర్ణ భారతి జూనియర్ కళాశాలలో విద్యార్థుల కోసం ఇంటర్ విద్యతో పాటు ఐఐటి, జెఈఈ, ఎంసెట్, నీట్, సిఎ, సిపిటి, సిఇసి, పిజిడిసిఎ ప్రత్యేక శిక్షణతో పాటు లాంగ్‌టర్మ్ శిక్షణను అందిస్తున్నారు. జిల్లాలో ఏ కళాశాలలోను లేని విధంగా డిజిటల్ తరగతి గదులు,

కళాశాల వ్యవస్థాపక అధ్యక్షులు నీలకంఠారెడ్డి

సైన్స్ ల్యాబ్, కంప్యూటర్ ల్యాబ్స్ కళాశాలలో ఏర్పాటు చేశారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఏ క్షణంలో అయినా సరే పిల్లలను తరగతి గదుల్లో చూసుకొనే విధంగా క్లాస్‌రూమ్స్ విజువల్స్‌ను సిఎంఎస్ ద్వారా అందిస్తున్నారు. మానసిక వైద్య నిపుణులచేత వ్యక్తిత్వ వికాసంపై ప్రత్యేక శిక్షణ అందిస్తున్నారు. మానసిక ఒత్తిడిని తగ్గించడానికి విద్యార్థులకు క్రీడలతో పాటు యోగా శిక్షణా తరగతులు అందిస్తున్నారు. సుదూర ప్రాంత విద్యార్థులకు బస్సు సౌకర్యం సైతం యాజమాన్యం కల్పించింది. ఈసందర్భంగా కళాశాల వ్యవస్థపక అధ్యక్షులు, ప్రిన్సిపల్ నీలకంఠ రెడ్డి ప్రజాశక్తితో మాట్లాడుతూ హిందూపురం ప్రాంత ప్రజలు నాణ్యమైన ఇంటర్ విద్య కోసం సుదూర ప్రాంతాలకు వెళ్లేవారన్నారు. వీరి కోసం తక్కువ ఫీజులతో నాణ్యమైన విద్యను అందించాలన్న సంకల్పంతో తొలుత సువర్ణ భారతి జూనియర్ కళాశాలను ప్రారంభించామన్నారు. దీంతో పాటు ప్రత్యేకంగా అమ్మాయిల కోసం దీక్షా జూనియర్ కళాశాలను ప్రారంభించామని చెప్పారు. రూరల్ మండల పరిధిలోని పూలకుంట వద్ద పూర్తి సిబిఎస్ఇ విధానంతో ఇంటర్ విద్యను ప్రారంభించామన్నారు. ఇంటర్ విద్యతో పాటు ఎంసెట్, ఐఐటి, జెఈఈ, జెఈఈ మెయిన్స్, బైపిసిలో నీట్, ఎఐఎంఎస్, ఎంఇసిలో సిఎ, సిపిటి, సిఇసిలో సిఎ, సిపిటిలో విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామన్నారు. 2024వ సంవత్సరంలో విడుదలైన జెఈఈ మెయిన్స్ ఫలితాలలో 99.73, 99.58, 94.86 పర్సెంటేజ్‌తో పాటు మొత్తం 24 మంది విద్యార్థులలో 12 మంది విద్యార్థులు జెఈఈ అడ్వాన్స్‌కి ఎంపికయ్యారన్నారు. హిందూపురం చరిత్రలో ఎవరూ ఇంత వరకు సాధించలేని ఫలితాలను సాధించారన్నారు. ఇంటర్ మీడియట్‌లో రాష్ట్ర, జిల్లా స్థాయిలో ప్రథమ, ద్వితీయ శ్రేణి మార్కులు సాధించడంతో పాటు అత్యధిక ఉత్తీర్ణత శాతాన్ని సాధించి అందరి మన్ననలను పొందిన ఏకైక కళాశాల తమ కళాశాల అని అన్నారు. దాదాపు 25 సంవత్సరాలకు పైగా అధ్యాపక వృత్తితో పాటు జెఈఈ మెయిన్స్, జెఈఈ అడ్వాన్స్ పరీక్షలకు శిక్షణ ఇవ్వటంలో పేరు, ప్రఖ్యాతులు సాధించామన్నారు. హిందూపురం పట్టణంతో పాటు పరిసర ప్రాంత విద్యార్థులకు తక్కువ ఫీజులతో కార్పొరేట్ స్థాయికి మించి విద్యనందిస్తూ అందరి మన్నలను పొందుతున్న విద్యా సంస్థలు సువర్ణ భారతి జూనియర్ కళాశాల, లోటస్ పాఠశాలలు అని అన్నారు.

పరీక్ష ఏదైనా 'బాలయేసు'దే ప్రభంజనం

జాబ్‌మేళాలో ఉద్యోగాలకు ఎంపికైన వారిని అభినందిస్తున్న ప్రిన్సిపల్ బలరామిరెడ్డి

ప్రజాశక్తి-హిందూపురం

ఇంటర్, డిగ్రీ, పీజీ పరీక్షలు ఎవైనా బాలయేసు విద్యార్థులు ప్రభజనం సృష్టిస్తున్నారు. పరీక్షలతో పాటు కళాశాలలో వివిధ కంపెనీ వారు నిర్వహిస్తున్న జాబ్ మేళాలో సైతం కళాశాల విద్యార్థులు మంచి ప్రతిభ కనబర్చి వివిధ కంపెనీలకు ఎంపిక అవుతు జీవితంలో స్థిరపడుతున్నారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యక్షులు బలరామిరెడ్డి ప్రజాశక్తితో మాట్లాడుతు ఎంతో ఉన్నతాశయంతో కొండా రెడ్డి బాలయేసు విద్యా సంస్థలను స్థాపించారన్నారు. వారి ఆశయాలకు అనుగుణంగా పదవ తరగతితో పాటు ఇంటర్, డిగ్రీ, పిజి పరీక్షల్లో తమ పాఠశాల, కళాశాలకు చెందిన విద్యార్థులు మంచి మార్కులను సాధిస్తున్నారన్నారు. ఇంటర్ విద్యార్థుల కోసం ఐఐటి, ఎంసెట్, నీట్, ఐపిఇ, కెసెట్, పరీక్షలకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామన్నారు. ఎంపిసి, బైపిసి వారికి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని శిక్షణ అందిస్తున్నామన్నారు. ఎంఇసి, సిఇసి వారికి సిఎ ఫౌండేషన్‌తో పాటు సిపిటి, ఐపి శిక్షణ అందిస్తున్నామన్నారు. పిజి సెట్ పరీక్షల్లో డిగ్రీ విద్యార్థులు ఎస్‌కెయు, ఎస్‌వియు పరిధిలో మంచి ర్యాంకులు సాధించి విశ్వవిద్యాలయాలకు ఎంపికయ్యారన్నారు. డిగ్రీ ఫలితాల్లో ఎస్‌కెయులో ఏ కళాశాలకు రానన్ని డిస్టెన్షన్‌లతో పాటు మొదటి, ద్వితీయ శ్రేణిలో తమ విద్యార్థులు రాణించారన్నారు. డిగ్రీలో బిసిఎ, బిబిఎ హానర్స్, బికాం కంప్యూటర్స్, అకౌంట్స్, బిఎస్‌సిలో కంప్యూటర్ హానర్స్, జూవాలజీ హానర్స్, బయోటెక్ హానర్స్, ఫిజిక్స్ హానర్స్, మ్యాథమెటిక్స్ హానర్స్ కోర్సులు కళాశాలలో అందుబాటులో ఉన్నాయన్నారు. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లతో పాటు ఫీజు రియంబర్స్‌మెంట్ వుందన్నారు. అత్యంత అనుభవం, అర్హత, సమర్థత, అంకిత

కళాశాల ప్రిన్సిపల్ బలరామిరెడ్డి

ప్రిన్సిపల్ బలరామిరెడ్డి

భావం గల అధ్యాపకులచే బోధన ఉందన్నారు. ఇంటర్, డిగ్రీతో పాటు పిజిలో ఎంఎస్సీ కెమిస్ట్రీ, కంప్యూటర్స్, ఎంకామ్, ఎంకామ్ ప్రొఫెషనల్‌కోర్సులను అందిస్తున్నామన్నారు. ప్రతి విద్యార్థిని గుర్తించి వారికి తగ్గట్టుగా శిక్షణ ఇవ్వడంతో పాటు ఆ విద్యార్థులను గ్రేడులుగా విభజించి వెనుకబడిన విద్యార్థులను అత్యుత్తంగా తీర్చిదిద్దడానికి ప్రత్యేక అధ్యాపకులచే శిక్షణ అందిస్తున్నామన్నారు. ఐసెట్, బ్యాంకు పోటీ పరీక్షలకు ట్యాలీ కోర్సుకు లాంగ్ టర్మ్ శిక్షణ ఇచ్చి తమ విద్యార్థులను విజేత ప్రపంచంలోకి తీసుకు వెళుతున్నామని చెప్పారు. కళాశాలలో విద్యతో పాటు వసతిగృహాన్ని ఏర్పాటు చేశామన్నారు. దూర ప్రాంత బాలబాలికలకు ప్రత్యేక వసతిగృహంలో చేర్చుకొని రుచి, శుచికరమైన భోజనంతోపాటు మినరల్ వాటర్ సౌకర్యాన్ని కల్పించామన్నారు. కళాశాల ప్రత్యేక బస్సులతో పాటు ఆర్‌టిసి బస్సు పాసు సౌకర్యాలను సైతం అందించి పట్టణ ప్రాంతంతో పాటు గ్రామీణ ప్రాంతాల విద్యార్థులందరిని భవిషత్తు బంగారు బాట వేయడానికి బాలయేసు కళాశాల కృషి చేస్తున్నట్లు బలరామిరెడ్డి పేర్కొన్నారు.

సాధారణ విద్యార్థులతో అసాధారణ ఫలితాలు

సప్తగిరి ఎంబిఎ కళాశాల ప్రిన్సిపల్ నారాయణ రెడ్డి

ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రతిభా అవార్డు అందుకుంటున్న దివ్యచరిత(ఫైల్‌ఫొటో)

ప్రజాశక్తి-హిందూపురం

సాధారణ విద్యార్థులతో అసాధారణ ఫలితాలను సాధిస్తూ విద్యార్థులను ఉన్నత విజయాలవైపు నడిపిస్తూ వారి పురోభివృద్ధికి నిలయంగా సప్తగిరి కళాశాల నిలిచిందని ఎంబిఎ కళాశాల ప్రిన్సిపల్ నారాయణ రెడ్డి అన్నారు. ఈ మేరకు ఆయన ప్రజాశక్తితో మాట్లాడుతు రాష్ట్ర మాజీ మంత్రి పుట్టపర్తి మాజీ శాసనసభ్యులు పల్లెరఘునాథ్‌రెడ్డి ఆశీస్సులతో సప్తగిరి కళాశాలను నూతన భవనాలలో అన్ని వసతులతో ఏర్పాటు చేశామన్నారు. 1993 సంవత్సరంలో జూనియర్ కళాశాలను ఏర్పాటు చేసి 1996లో డిగ్రీ కళాశాల, 2005లో పీజీ కళాశాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దినదినాభివృద్ధిలో భాగంగా కళాశాలలో ఎంబిఎ, డిఎడ్ కోర్సులను సైతం ప్రైవేశపెట్టడం జరిగిందన్నారు. వీటితో పాటు ఇంటర్‌లో ఎంపిసి విద్యతోపాటు ఎంసెట్, ఐఐటి, జెఇఇ, బైపిసిలో నీట్, ఎంసెట్, ఎఐఎంఎస్, ఎంఇసిలో సిఎ, సిపిటి, సిఇసిలో సిఎ, సిపిటి, తెలుగు, ఇంగ్లీష్ మీడియంలో తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. హెచ్ఇసి విద్యార్థులకు టిటిసి, కంప్యూటర్ కోర్సులు నేర్పుతున్నామన్నారు. డిగ్రీలో బిఎస్సీలో మ్యాక్స్ ఫిజిక్స్, కంప్యూటర్ సైన్స్ మ్యాక్స్ స్టాటిసిస్టక్, కంప్యూర్ సైన్స్ బిఎస్సీ, ఎంపిసి బిజెడ్‌సి ఇంగ్లీష్ మీడియం, బికాం కంప్యూటర్ అప్లికేషన్స్, బిఎలో ఇహెచ్‌పి, టిహెచ్‌పి, తెలుగు, ఇంగ్లీస్ మీడియంలలో బిబిఎ, పిజిలో ఎంకామ్ ప్రొఫెషినల్, ఎంఎస్‌సిలో మ్యాథమ్యాటిక్స్, కంప్యూటర్‌సైన్స్, ఆర్గనిక్ కెమిస్ట్రీలో విద్యాబోధన వుంటుందన్నారు. ఇదే కళాశాలలో ఎంబిఎ విద్యసైతం ప్రవేశపెట్టామని కౌన్సిలింగ్ కోడ్ ఎఎస్ఐఎం, ప్రాథమిక, ఉపాధ్యాయ శిక్షణ(డిఎడ్) విద్య వుందన్నారు. ప్రత్యేకంగా డిగ్రీ విద్యార్థులకు ఆంధ్రప్రదేశ్ వృత్తినైపుణ్య సంస్థద్వారా ప్రత్యేక కేంద్రం కళాశాలకు వచ్చిందని దీని ద్వారా విద్యార్థులకు కమ్యునికేషన్స్ స్కిల్స్, కంప్యూటర్ కోర్సులో జావా, ట్యాలీ, సిసి ప్లస్‌లపై ఉచితంగా శిక్షణను అందిస్తున్నామన్నారు. కళాశాలలో ప్రశాంత వాతారవణంలో సువిశాలమైన గదులలో విద్యాబోధన అనుభవజ్ఞులైన అధ్యాపకులతో విద్యాబోధన చేయడంతో ప్రతి సంవత్సరం ప్రతిభా అవార్డులు పొందుతున్నామన్నారు. విద్యార్థులకు క్రీడల్లో నైపుణ్యత పెంచడానికోసం నాలుగు ఎకరాల సువిశాలమైన ఆటస్థలం ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థిదశనుంచే విద్యార్థుల్లో సేవాభావాన్ని పెంపొందించడంకోసం కళాశాలలో రెడ్‌క్రాస్‌సొసైటీ, ఎన్ఎస్ఎస్ ఏర్పాటు చేసి విద్యార్థుల చేత సేవలు అందించి ప్రత్యేక గుర్తింపు ఇస్తున్నామన్నారు. ఎస్సీ, ఎస్టీ, బిసి మైనార్టీ, ఓసిలో బ్రాహ్మణ, వైశ్య, బలిజ, కాపులకు ఫీజురియంబర్స్‌మెంట్ సౌకర్యాలను సైతం కళాశాలలో కల్పించామన్నారు. కిరికెర, శ్రీకంఠాపురం, ముద్దిరెడ్డిపల్లి ప్రాంత విద్యార్థులకు బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కంప్యూటర్ ల్యాబ్, ఇంటర్‌నెట్ సౌకర్యంతో పాటు కమ్యునికేషన్ స్కిల్స్, స్పోకెన్ ఇంగ్లీష్, పర్సనాలిటీ డెవలప్‌మెంట్‌పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామన్నారు. పట్టణంలోని ఏ కళాశాలకు లేని సెమినర్ హాల్‌ను ఏర్పాటు చేశామన్నారు. ప్రతి విద్యార్థి పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపించి, ఉపాధి అవకాశాల కల్పనలో బాగంగా ప్లేస్‌మెంట్ సెల్ ఏర్పాటు చేశామన్నారు. మానసిక వికాసానికి యోగా తరగతులు, విద్యార్థుల కోసం మినరల్ నీటి సదుపాయం, డిజిటల్ లైబ్రెరీ ఎంసెట్, కెసెట్ ఐసెట్, ఎడ్‌సెట్ డైట్, బ్యాంకింగ్‌తో పాటు ఇతర పోటీ పరీక్షలకు ఉత్తమ శిక్షణ అందిస్తున్నామన్నారు. ఇంటర్, డిగ్రీలో తమ విద్యార్థులు ప్రభంజనం సృష్టించి తమ కళాశాలను ఉన్నత స్థాయికి ఎదిగే విధంగా చేశారన్నారు.

కళాశాలలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతున్న పల్లె క్రిష్ణకిషోర్‌రెడ్డి

విద్యా ప్రమాణాలకు నిలయం 'ఎల్‌ఆర్‌జి' విద్యాసంస్థలు

విద్యా సంస్థల సెక్రటరీ వి. బాలసుందరం

పాఠశాల ఉపాధ్యాయులతో విద్యాసంస్థల అధ్యక్షులు సుమంత్ రామమూర్తి

పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్‌ను పరిశీలిస్తున్న సుమంత్ రామమూర్తి

ప్రజాశక్తి-హిందూపురం

అత్యుతన్న స్థాయి విద్యా ప్రమాణాలకు నిలయంగా ఎల్ ఆర్ జి విద్యాసంస్థలు నిలిచాయని విద్యాసంస్థల సెకెరట్రీ వి. బాలసుందరం అన్నారు. ఈ మేరకు ఆయన ప్రజాశక్తితో మాట్లాడుతూ పోటీ ప్రపంచానికి ధీటుగా తమ కళాశాల, పాఠశాల విద్యార్థులను తీర్చిదిద్దడమే లక్ష్యంగా విద్యాబోధన చేస్తున్నామన్నారు. పట్టణానికి ఐదు కిలోమీటర్ల దూరంలో ఎల్‌కెజి నుంచి జూనియర్ కళాశాల స్థాయి విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు విద్యాసంస్థలను ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు క్రీడలను ప్రోత్సహిస్తు, ఆత్మరక్షణ కోసం కరాటే విద్యను అందించడంతో పాటు విద్యార్థి దశ నుంచే దేశ భక్తిని పెంపొందించాలన్న సంకల్పంతో ఎన్‌సిసి శిక్షణను అందిస్తున్నామన్నారు. విద్యతోపాటు అన్నిరంగాల్లోను రాణించేలా విద్యార్థులకు మెళు కువలతో కూడిన విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. పాఠశాల స్థాపించినప్పటి నుంచి ప్రతిభ సాధిస్తున్నామని చెప్పారు. 2023-24 విద్యాసంవత్సరంలో విడుదల చేసిన పది ఫలాతాలల్లో దీక్షిత-593, గౌతమి-590, ఆలీయా అన్జుం-588, నవ్య-585, యశ్వన్‌తి-583, నదీం-583, దేవరకొండ హంసిక-582, జైబా తస్నీం-580, సాయి సంపద-580 మార్కులు సాధించారన్నారు. 143 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 142 మంది ఉత్తీర్ణత సాధించారన్నారు. ఇందులో 550 మార్కులకు పైగా 49, 500 నుంచి 549 లోపు మార్కులు 40 మంది విద్యార్థులు సాధించారన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో ఉన్నా సిబిఎస్ఈ బోర్డు 10వ తరగతి పరీక్షా ఫలితాల్లో ఎల్ ఆర్‌జి పబ్లిక్ స్కూల్ విద్యార్థులు వందశాతం ఫలితాలు సాధించారని తెలిపారు. 2022-23 విద్యా సంవత్సరంలో జూనియర్, సీనియర్ ఇంటర్ పరీక్షల్లో సైతం తమ కళాశాల విద్యార్థులు మంచి ప్రతిభ కనబర్చినట్లు చెప్పారు. 2023-24 విద్యా సంవత్సరంలో జూనియర్, సీనియర్ ఇంటర్ పరీక్షల్లో సైతం తమ కళాశాల విద్యార్థులు మంచి ప్రతిభ కనబర్చినట్లు వివరించారు. సీనియర్ ఇంటర్ లో ఎంపిసిలో వెయ్యి మార్కులకు గాను కే భార్గవి 988, ఎం సామి మైథిలి 986, జాహ్నవి 980, బైపిసిలో కే తామా హఫ్సా ఖానం 981, పి హర్షికా రెడ్డి 980, అల్ తౌహిద్ ఖతిజ 979 మార్కులు సాధించినట్లు చెప్పారు. ఎంఇసిలో వెయ్యి మార్కులను గాను డింపుల్ 963, జి భాను రేఖ 956, సి వైష్ణవి 938, ఎరుకుల లక్ష్మి 941, మౌనిక 930, కిరణ్ కుమార్ నాయక్ 928 మార్కులు సాధించినట్లు వివరించారు. జూనియర్ ఇంటర్ లో ఎంపిసిలో 470 మార్కులకు గాను రంగ స్వామి 465, చందన ప్రియ 464, అభిషేక్ 463 మార్కులు సాధించినట్లు చెప్పారు. బైపిసిలో 440 మార్కులకు గాను అనన్య 435, తనూషా 432, ఎంఈసిలో 500 మార్కులకు గాను వికాస్ 488, తమృత 478, తరుణ్ 476 మార్కులు, సిఈసిలో 500 మార్కులకు గాను అశ్విని 487, అఫ్రీన్ కౌసర్ 468, శరణ్య 463 మార్కులను సాధించారన్నారు. వీటితో పాటు జాతీయ, రాష్ట్ర స్థాయిలో నిర్వహిస్తున్న జెఇఇ మెయిన్స్, ఎఐఎంఎస్, ఎంసెట్, నీట్, సిఎ, సిపిటి, అన్ని పోటీ పరీక్షలకు విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ అందిస్తున్నామన్నారు. ఎల్‌ఆర్‌జి విద్యాలయంలో విద్యార్థులకు ఆత్మరక్షణ కోసం కరాటే విద్య, సువిశాలమైన ఆట మైదానం ఉండడంతో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు క్రీడల్లో ప్రోత్సహిస్తున్నట్లు వివరించారు. విద్యతో పాటు క్రీడలకు సైతం అధీక ప్రాధన్యత ఇస్తున్నామన్నారు. విద్యార్థి దశ నుంచే దేశ భక్తిని పెంపోందించాలని ఎన్‌సిసి శిక్షణ ఇస్తున్న ఎకైక పాఠశాల ఎల్‌ఆర్‌జి పాఠశాల అన్నారు. కార్పొరేట్ విద్యను గ్రామీణ ప్రాంత విద్యార్థులకు సైతం అందించాలనే సదుద్దేశంతో యాజమాన్యం ముందుకు వెళుతోందన్నారు. తక్కువ ఫీజులతో నాణ్యమైన విద్యను అందించి విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతున్న ఏకైక కళాశాల, పాఠశాల, ఎల్‌ఆర్‌జి విద్యాసంస్థలే అని అన్నారు. దూర ప్రాంత విద్యార్థులకు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశామని, కళాశాల విద్యార్థుల కోసం బాల బాలికలకు ప్రత్యేక వసతి గృహాలను ఏర్పాటు చేసి లాభార్జన కాకుండా సేవాభావంతో నడుస్తున్న విద్యాసంస్థ ఎల్‌ఆర్‌జి అని అన్నారు. యాజమాన్యం విద్యాసంస్థల అభివృద్ధికి పూర్తిగ సహకరించడంతో మంచి ఫలితాలను సాధిస్తున్నామన్నారు.

గన్‌షూటింగ్ నేర్చుకుంటున్న ఎన్‌సిసి విద్యార్థులు

విద్యాసంస్థల సెకరట్రీ బాలసుందరం

ఫుట్ బాల్‌లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులతో ప్రిన్సిపల్ ప్రసాద్

ల్యాంగ్వేజ్, కంప్యూటర్ ల్యాబ్‌లో విద్యార్థులు

విజ్ఞాన భాండాగారాలు

లోటస్ విద్యాసంస్థలు

విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధే లక్ష్యం.. కేంద్ర ప్రభుత్వ అనుమతి, సిబిఎస్ఈ సిలబస్

లోటస్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్, లోటస్ పబ్లిక్ స్కూల్ వ్యవస్థాపక అధ్యక్షులు నీలకంఠారెడ్డి

ప్రజాశక్తి-హిందూపురం

సాధారణ స్థాయి విద్యార్థులను అసాధారణ విద్యార్థులుగా తయారు చేస్తూ లోటస్ విద్యా సంస్థలు విజ్ఞాన భాండాగారాలుగా నిలిచాయి. ఆధునిక, సాంకేతిక, నూతన పోకడలతో దూసుకు పోతున్న నేటి సమాజంలో విద్యార్థులు కేవలం విద్యాభ్యాసం ద్వారా మాత్రమే కాకుండా విభిన్న రంగాల్లో రాణించేలా ప్రణాళికలు రూపొందించి వారి సర్వతోముఖాభివృద్ధే లక్ష్యంగా విద్యాబోధన అందిస్తోంది. విద్యతో పాటు స్విమ్మింగ్, ఇండోర్ గేమ్స్, అవుట్ డోర్ గేమ్స్, ఇతర అన్ని సౌకర్యాలతో పాటు పూర్తి స్థాయి కేంద్ర ప్రభుత్వ అనుమతి పొంది, భారత ప్రభుత్వ విద్యావిధానంతో పాఠ్యాంశాలను బోధిస్తున్న ఏకైక విద్యాసంస్థ లోటస్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్, లోటస్ పబ్లిక్ స్కూల్స్. హిందూపురం పట్టణానికి 3 కిలోమీటర్ల దూరంలో సువర్ణ భారతీ కళాశాల యాజమాన్యం విద్యార్థులకు ప్రాథమిక స్థాయి నుంచే వారు నాణ్యమైన విద్యన అందించాలన్న సంకల్పంతో లేపాక్షి రోడ్డులో లోటస్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్, పెనుకొండ రోడ్డులో లోటస్ పబ్లిక్ స్కూల్ స్థాపించారు. సరైన విద్యా ప్రణాళికలు, ఆహ్లాదకర వాతావరణం, సువిశాల ఆట స్థలం, మౌలిక సదుపాయాలతో కూడిన విద్యాబోధన అందిస్తే మంచి ఫలితాలు సాధించవచ్చని తలచి ఆవిధంగా నిర్వాహకులు అడుగులు వేస్తున్నారు. హిందూపురం పట్టణంలో కార్పొరేట్ విద్య కంటే నాణ్యమైన విద్యను అందించడం కోసం 2019-20 విద్యా సంవత్సరంలో అన్ని సౌకర్యాలతో కూడిన పాఠశాలను ప్రారంభించారు. విద్యార్థులకు విద్యతో పాటు మనో వికాసానికి నృత్య, కరాటే శిక్షణతో పాటు స్పోర్ట్స్, గేమ్స్ నిర్వహించి వారిలోని ప్రతిభా పాఠవాలను మరింత మెరుగు పరుస్తున్నారు.

పాఠశాల డైరెక్టర్, ప్రజీత్‌రెడ్డి

పాఠశాల స్థాయి నుంచే ఐఐటి, జెఇఇ, ఇతర ప్రవేశ పోటీ పరీక్షలకు శిక్షణ ఇస్తున్నారు. అన్ని సౌకర్యాలతో కూడిన గ్రంథాలయం, సైన్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ, రొబోటెక్ ల్యాబ్‌లు ఏర్పాటు చేసి విద్యార్థులకు అర్థమయ్యేలా విద్యాబోధన అందిస్తున్నారు. ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారిని మంచి పౌరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఎంచుకొని పని చేస్తున్నారు. 1వ తరగతి నుంచే ఆధునిక కంప్యూటర్ శిక్షణ, ఇంగ్లీష్ గ్రామర్, మ్యాథ్స్‌పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు. యూనిట్ ప్రకారం టెస్టులు నిర్వహించడం, ప్రతి విద్యార్థి చేత ప్రాజెక్ట్ వర్కులు చేయించడంతో పాటు మంచి ఫలితాలు సాధిస్తున్నారు. ప్రతి విద్యార్థికి కమ్యునికేషన్స్ స్కిల్ పెంపుదల చేయడంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని, స్కైల్యాబ్, డిజిటల్ క్లాసెస్ నిర్వహణ, అన్ని మౌలిక వసతులతో విద్యాబోధన చేయడంలో పాఠశాల ప్రత్యేకంగా నిలిచింది.

పరిశోధన జ్ఞానం పెంచడానికి రొబోటెక్ ల్యాబ్

విద్యార్థుల్లో పరిశోధన జ్ఞానం పెంచడం కోసం పట్టణంలో ఏ పాఠశాలలో లేని విధంగా రొబో టెక్ ల్యాబ్ ఏర్పాటు చేశారు. దీని వల్ల విద్యార్థులకు పరిశోధనలపై ఆసక్తి పెరుగుతుంది. ఆలోచనా విధానం అలవడుతుంది. అవసరమైన పరిశోధనలు చేస్తూ జ్ఞానం పెంచుకొంటారు. రాబోయే తరాల కు ఎలాంటి అవసరాలు ఉంటాయో గ్రహించి విద్యార్థులు ఇప్పటి నుంచే పరిశోధనలు చేయవచ్చు.

ఐఐటి, నీట్‌పై ప్రత్యేక శ్రద్ధ

పోటీ ప్రపంచంలో విద్యార్థులు వారి లక్ష్యాన్ని ఛేదించాలంటే వారికి విద్యార్థి దశ నుంచే పోటీత త్వం అవసరం. దీనిని గుర్తించిన పాఠశాల యాజామాన్యం పాఠశాల స్థాయి నుంచే ఐఐటి, నీట్‌పై శ్రద్ధ పెట్టి అందులో విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. ఇంటర్ పూర్తయిన వెంటనే జాతీయ స్థాయిలో జరిగే ఈ రెండూ పరీక్షల్లో అర్హత సాధిసారు. దీని కోసం పాఠశాలలో ప్రత్యేక తరగతులు నిర్వహి స్తున్నారు.

అన్ని సౌకర్యాలతో ల్యాబ్స్

పాఠ్యపుస్తకాల్లో అంశాలను బోధించిన తర్వాత ప్రయోగపూర్వకంగా వివరిస్తేనే విద్యార్థులు సులువుగా అర్థం చేసుకుంటారు. అందుకోసం ఆధునిక సౌకర్యాలతో కూడిన ఫిజిక్స్, బయాలజి, జువాలజి ల్యాబ్స్ ఏర్పాటు చేశారు. ఇందులో ప్రతి అంశాన్ని ఉపాధ్యాయులు ప్రయోగపూర్వకంగా వివరిస్తారు. దీనికి తోడు సువిశాలమైన గ్రంథాలయాన్ని ఏర్పాటు చేశారు. ఇందులో విద్యార్థులకు అవసరమైన అన్ని పుస్తకాలు అందుబాటులో ఉంచారు.

నాణ్యమైన విద్యనందించడమే లక్ష్యం

విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా లోటోస్ స్కూల్ ఆఫ ఎక్సలెన్స్‌ను స్థాపించాం. పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాం. విద్యతో పాటు విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని సువిశాలమైన ఆట స్థలం ఏర్పాటు చేసి మంచి శిక్షణ ఇస్తున్నాం. ఒక తరగతిలో 36 మంది విద్యార్థులకు మించి ఉండకుండా చూసి ప్రతి విద్యార్థిపై వ్యక్తి గత శ్రద్ధ తీసుకొని వారిని మంచి పౌరులుగా తీర్చిదిద్దుతున్నాం. గతంలో ఈ ప్రాంతం వారు ఇదే విద్య కోసం దూర ప్రాంతాలకు వెళ్లే వారు. ఇక్కడే అన్ని సౌకర్యాలతో పాఠశాలను స్థాపించడంతో అందరికీ ఉపయోకరంగా ఉంది. విద్యార్థుల తల్లిదండ్రుల సౌకర్యార్థం సెమి రెసిడెన్సీ ఏర్పాటు చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు నాణ్యమైన ఇంటి భోజనం అందిస్తూ ప్రతి ఉదయం, సాయంత్రం స్నాక్స్ పాలు, మంచి పౌష్టికాహారం అందిస్తున్నాం. రెండేళ్ల నుంచి పెనుకొండ రోడ్డులో లోటస్ పబ్లిక్ స్కూల్‌ను ప్రారంభించి తక్కువ ఫీజుతో నాణ్యమైన విద్యను అందిస్తున్నాం.

- పాఠశాల అధ్యక్షులు నీలకంఠారెడ్డి.

కెమిస్ట్రీ ల్యాబ్

కంప్యూటర్ ల్యాబ్‌లో విద్యార్థుల శిక్షణ

జువాలజి ల్యాబ్

నాలెడ్జ్ హబ్ పాంచజన్య పాఠశాల

ప్రారంభం నుంచే ప్రభంజనం సృష్టిస్తున్న విద్యార్థులు

విజ్ఞానం అందించేలా విద్యా బోధన

ఇండోర్ గేమ్స్ ఆడుతున్న విద్యార్థులు

ప్రజాశక్తి-హిందూపురం

పట్టుదల, అకుంఠిత దీక్షతో ఏటా విద్యార్థుల చేత అత్యుత్తమ ఫలితాలు సాధిస్తూ నాలెడ్జ్ హబ్‌గా పేరుగాంచింది పట్టణంలోని పాంచజన్య బ్రిలియంట్స్ హై స్కూల్. అధునాతన భవనాల్లో విద్యా బోధన చేస్తూ అందరికీ దిక్సూచిగా నిలుస్తోంది. విద్యార్థులు భవిష్యత్తులో అన్ని విధాలా మెరుగైన స్థానంలో ఉండేలా విజ్ఞానాన్ని అందించే పాఠాలు బోధిస్తూ పట్టణానికే తలమానికంగా పాంచజన్య బ్రిలియంట్స్ ఉన్నత పాఠశాల విరాజిల్లుతోంది. ఏటా పదో తరగతిలో విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించటం ఆనవాయితీగా వస్తోంది. పాఠశాలలో క్రమశిక్షణతో కూడిన విద్యనందిస్తూ విద్యార్థులను ప్రయోజకులను చేస్తుంది. పాంచజన్య శ్రీనివాసులు తన తల్లిదండ్రులైన పరిగి సత్యనారాయణశెట్టి, తాయారమ్మ పేరుతో ట్రస్టు ఏర్పాటు చేసి 2002లో పాఠశాలను ప్రారంభించారు. 2008లో పదో తరగతి తొలి బ్యాచ్‌లోనే విద్యార్థులు మంచి ఫలితాలు సాధించారు. వారంతా డాక్టర్, ఇంజినీరింగ్, తదితర కోర్సులు పూర్తి చేసి ప్రస్తుతం దేశ, విదేశాల్లో ఉద్యోగాలు చేస్తున్నారు. పాఠశాలలో 5వ తరగతి నుంచే ఐఐటిలో ఉత్తమ శిక్షణ ఇస్తున్నారు. ప్రతి వారం విద్యార్థులకు సామర్థ్య పరీక్షలు నిర్వహించి వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. విద్యార్థులు కేవలం చదువుకే పరిమితం కాకుండా క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనేలా ప్రోత్సహిస్తున్నారు. కుల, మతాలకు అతీతంగా అన్ని పండుగలు నిర్వహించడంత పాటు వాటి విశిష్టతను విద్యార్థులకు క్షుణ్ణంగా వివరిస్తున్నారు. వినాయక చవిత సందర్భంగా పర్యావరణ పరిరక్షణలో భాగంగా వినాయకుని మట్టి ప్రతిమలను పూజించాలని అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. సంపూర్ణ ఆరోగ్యంతోనే సంపూర్ణ ఎదుగుదల అని భావించి విద్యార్థులకు ప్రతి నెలా వైద్య పరీక్షలు నిర్వహించడం పాఠశాల ప్రత్యేకత.

విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పిస్తున్న ప్రముఖులు

పాఠశాలలో ప్రత్యేకతలు

విద్యార్థులు మానసిక ఒత్తిడికి లోనుకాకుండా అధునాతన పద్ధతిలో విద్యాబోధన అందిస్తారు. ఉపాధ్యాయులు విద్యార్థులను సొంత పిల్లల్లా భావించి ఇంటిని తలపించేలా తరగతి గదిలో విద్యాబోధన అందిస్తారు. వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక శ్రద్ధ చూపుతారు. ప్రతి ఆదివారం విద్యార్థులకు డ్రాయింగ్, పెయింటింగ్, స్పోకెన్ ఇంగ్లీష్, కరాటేలో శిక్షణ ఇస్తారు. మానసిక ఒత్తిడికి లోను కాకుండా ప్రతి రోజూ ఒక పిరియడ్ యోగా శిక్షణ ఉంటుది.

స్నూకర్ ఆడుతున్న ఎమ్మెల్యే బాలకృష్ణ

ఐఐటి లక్ష్యంగా శిక్షణ

ఐఐటి లక్ష్యంగా విద్యార్థులకు విద్యాబోధన, శిక్షణ ఇస్తున్నారు. పాఠశాలలో బోధించే విద్య అతని బంగారు భవిష్యత్తుకు ఉపయోగపడేలా ఉంటుంది. ఐఐటిలో మంచి ర్యాంకులు సాధించడానికి 5వ తరగతి నుంచే ప్రత్యేక తరగతులు నిర్వహించి అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో తరగతులు నిర్వహిస్తున్నారు.

సామాజిక కార్యక్రమాల్లో భాగస్వామ్యం

సామాజిక కార్యక్రమాలు నిర్వహించి అందులో విద్యార్థులను భాగస్వామ్యం చేసి సామాజిక భద్రతపై అవగాహన కల్పిస్తున్నారు. డెంగీ, మలేరియా, ఇతర వ్యాధులు సోకకుండా ఏటా విద్యార్థులకు ఉచితంగా హోమియోపతి మందులు అందిస్తారు. తమ పాఠశాల విద్యార్థుల చేత ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు హోమియోపతి మందులను పంపిణీ కార్యక్రమం చేపడతారు. దీంతో పాటు అన్ని సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేస్తారు.

సేవా దృక్పథంతో పాఠశాల స్థాపన

సేవా దృక్పథంతో పాఠశాలను స్థాపించా. పాఠశాలలో, సత్యసాయి సేవా సమితి ఆశ్రమంలో ఉన్న విద్యార్థులందరికీ ఉచితంగా పుస్తాకాలు అందిస్తూ విద్యాబోధన చేస్తున్నాం. వీరితో పాటు నిరుపేద విద్యార్థులకు ఉచితంగా, ఫీజులో రాయితీ ఇస్తూ విద్యా దానం చేస్తున్నాం. విద్యార్థులకు కావాల్సిన అన్ని సౌకర్యాలు కల్పించి సమజంలో ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఎంచుకొని దానికి తగ్గట్టు మంచి అనుభవం కలిగిన ఉపాధ్యాయులచే విద్యాబోధన చేస్తున్నాం. విద్యతో పాటు వారిలో వ్యక్తిగత సామర్థ్యాలను గుర్తించి ఏ క్రీడలో రాణిస్తున్నారో అందులో వారికి మంచి శిక్షణ ఇప్పిస్తున్నాం. వివిధ శాఖల అధికారులను పిలిపించి అన్ని శాఖల గురించి విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం.

- పాఠశాల అధ్యక్షులు, పాంచజన్య శ్రీనివాసులు.

సైన్స్‌ఫేర్‌ను తిలకిస్తున్న న్యాయమూర్తి

'పది'లం చేసుకుందాం..!

ప్రజాశక్తి-హిందూపురం

ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులపై చదువు ఒత్తిడి ఎక్కువవుతోంది. పరీక్షల్లో మంచి మార్కులు సాధించడం కోసం తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు వారిపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారు. అయితే పరీక్షల్లో ఎక్కువ మార్కులు సాధించడంతోపాటు భవిష్యత్తును తీర్చిదిద్దుకునే అవకాశం విద్యార్థుల చేతుల్లోనే ఉంది. చెడు వ్యసనాలు, తాత్కాలిక వినోదాలు విద్యార్థులను అంధకారంలోకి నెట్టేస్తున్నాయి. ఎంతోమంది విద్యార్థులు అమూల్యమైన సమయాన్ని వృథా చేసుకుంటున్నారు. అలా కాకుండా పరీక్షా కాలంలో కొన్నింటికి దూరంగా ఉంటే అనుకున్న ఫలితాలు సాధించడం కష్టం కాదని నిపుణులు చెబుతున్నారు. 'ఎంత సమయం చదివాం' అన్నది ముఖ్యం కాకుండా 'ఎంత ఏకాగ్రతతో చదివాం' అన్నదే ముఖ్యంగా విద్యార్థులు భావిస్తే పరీక్షల్లో మంచి మార్కులు రావడమే పెద్ద కష్టం కాకపోవచ్చని ఉపాధ్యాయులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మార్కులు, ర్యాంకుల వేటలో పడిన పాఠశాల యాజమాన్యాలు విద్యార్థులతో బట్టీ చదువులు చేయిస్తున్నారు.

అయితే ఇది అంత సరైన పద్ధతి కాదని నిపుణులు చెబుతున్నారు. చాలామంది విద్యార్థులు అర్థం చేసుకుని కాకుండా.. బట్టీ పట్టి సాగిస్తున్న చదువులు ఉత్తమ ఫలితాలు ఇవ్వడం లేదు. అర్థం చేసుకుని చదివితే మంచి ఫలితాలు సునాయాసంగా వచ్చేస్తాయి. ముఖ్యంగా ఇంటర్నెట్, చాటింగ్, సినిమాలు, క్రికెట్ ఫీవర్, కేబుల్ టీవీ, సెల్‌ఫోన్లకు దూరంగా ఉండాలి.

తాడేపల్లిలోని ప్రజాశక్తి ప్రధాన కార్యాలయం

తెలుగు నేలపై ప్రారంభమైన మొట్టమొదటి దినపత్రిక ప్రజాశక్తి. 1942లో వారపత్రికగా ప్రారంభమై 45లో దినపత్రికగా ఎదిగింది. ఇప్పటికి ప్రజాశక్తి స్వర్ణోత్సవాన్ని కూడా పూర్తి చేసుకుని 79 ఏళ్లుగా పురోగమిస్తోంది. ఈ 79 ఏళ్ల గమనంలో అనేక ఆటుపోట్లను, ఎత్తుపల్లాలనూ అధిగమించింది. 44 ఏళ్ల క్రితం ప్రజాశక్తి దినపత్రికగా పున:ప్రారంభమై నాలుగు దశాబ్దాలు పూర్తి చేసుకుని 44వ వార్షికోత్సవం జరుపుకుంటున్న సమయం ఇది. ప్రారంభమైంది మొదలు పాఠకుల ఆదరణ, శ్రేయోభిలాషుల సహకారంతో అప్రతిహతంగా పురోగమిస్తోంది. ప్రజా ఉద్యమంలోనూ, పత్రికా రచనల్లోనూ సవ్యసాచిలా రాణించిన మోటూరు హనుమంతరావు సంపాదకత్వంలో, మహానేత పుచ్చలపల్లి సుందరయ్య దార్శనికతలో 1981 ఆగస్టు 1న విజయవాడ కేంద్రంగా ప్రారంభమైన ప్రజాశక్తి అనతి కాలంలోనే ఉమ్మడి రాష్ట్రంలో 10 కేంద్రాలకు విస్తరించింది. నవ్యాంధ్రప్రదేశ్‌లో నేడు 8 కేంద్రాల నుంచి ప్రచురితమవుతోంది. పత్రికా రంగంలో వస్తున్న ఆధునిక సాంకేతికను అందుకోవడానికి ప్రయత్నిస్తోంది. రాష్ట్రంలో జరుగుతున్న ప్రజా పోరాటాలకు అక్షరసాయాన్ని అందిస్తూ ప్రత్యామ్నాయ జర్నలిజాన్ని ప్రోత్సహిస్తోంది. ప్రజల సహకారం, సిబ్బంది నిబద్ధత ఆధారంగా ప్రజాశక్తి పయనం ముమ్మందుకు సాగుతోంది. రాష్ట్ర విభజన అనంతరం హైదరాబాద్ నుండి విజయవాడకు తరలి వచ్చిన ప్రజాశక్తి ప్రధాన కార్యాలయం కొన్నాళ్లు అద్దెభవనంలో సాగింది. ఇప్పుడు 2020 నవంబరు 6వ తేదీన రాష్ట్ర రాజధాని కేంద్రం తాడేపల్లిలో నిర్మాణం పూర్తి చేసుకున్న సొంత భవనం నుండి కార్యకలాపాలను సాగిస్తూ అప్రతిహతంగా పురోగమిస్తోంది.

ప్రజాశక్తి అప్రతిహత ప్రస్థానం

ప్రజాశక్తి వారపత్రికగా నడిచింది. వారపత్రిక తేవడానికి అవసరమైనంత మేరకు కంపోజింగ్, ప్రెస్ ఉన్నాయి. దినపత్రికగా తీసుకురావడానికి చాలా సిబ్బంది కావాలి. యంత్రాంగమూ పెరగాలి. మూడు నెలల ముందు సన్నాహాలు మొదలయ్యాయి. సుందరయ్య ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. మోటూరు హనుమంతరావు పత్రికా నిర్వహణ సంబంధమైన ఏర్పాట్లు చూశారు.

ప్రజాశక్తి దినపత్రికగా రాబోతుందన్న వార్త వామపక్ష ప్రగతిశీల వాదులకు ఎంతో ఉత్సాహాన్నిచ్చింది. నాయకుల ద్వారా దాతలు సహాయ సహకారాలు అందజేశారు. పుచ్చలపల్లి సుందరయ్య అధ్యక్షతన నిర్వహించిన సభలో ఎ.ఎం.ఎస్ నంబూద్రిపాద్ పత్రిక తొలి ప్రతిని ఆవిష్కరించారు. ఆ సందర్భంగానే సుందరయ్య... కమ్యూనిస్టులు పత్రికను ఎంత విలువైనవిగా పరిగణిస్తారో వివరించారు. అప్పటివరకూ విశాలాంధ్ర మాత్రమే వామపక్ష దినపత్రికగా వెలువడుతుండేది. కమ్యూనిస్టు పత్రికలంటే అదే నమూనాలో ఊహించేవారు. సాధారణ వార్త ఎంత ముఖ్యమైనదైనా, అంతకంటే పార్టీ సంబంధమైన వార్తకే ప్రథమ ప్రాధాన్యతనివ్వడం, ఉద్యమ సంబంధమైన నాయకుల ప్రకటనలు మొదటిపేజీలో ఇవ్వడం ఇందులో ప్రధానాంశం. అయితే ప్రజాశక్తిని కేవలం వ్యూస్ పేపరుగా కాక న్యూస్ పేపర్‌గా తీసుకురావాలని నాయకత్వం భావించింది. అంటే కేవలం పార్టీ సంబంధిత వార్తలు మాత్రమే కాకుండా, అన్ని రకాలైనవి ఇవ్వాలని నిర్ణయమైంది. ఇదో కొత్త ఒరవడి. అయితే దాన్ని సంపూర్ణం గావించడానికి చాలా కాలం పట్టింది. ప్రజాశక్తి దినపత్రిక పున్నప్రారంభమైన కొద్ది రోజుల్లోనే కారల్ మార్క్స్ శతజయంతి ఉత్సవాలు వచ్చాయి. అ పైన సిపిఎం జాతీయ మహాసభలు విజయవాడలో అపూర్వంగా జరిగాయి. ఇవన్నీ కూడా పాఠకులకు ఆసక్తికరమైన సందర్భాలు కావడంతో పత్రిక చురుగ్గా నడిచింది. ఆదివారం అనుబంధం విభిన్నంగా ఉందని అభినందనలు వచ్చాయి. పెద్ద యంత్రాంగం లేకున్నా ఉత్సాహవంతులైన యువ పాత్రికేయులే శ్రమపడి రాస్తుండేవారు.

ప్రత్యేకతలు... ప్రతిబంధకాలు

1984లోనే తొలిసారిగా పరిశ్రమల సంచిక, స్వాతంత్ర్య దినోత్సవ ప్రత్యేక సంచికలు విడుదలయ్యాయి. ఇవన్నీ పత్రిక స్థాయి పెరిగేందుకు దోహదపడ్డాయి. 1984లో ఇందిరాగాంధీ హత్య జరిగినప్పుడు ప్రజాశక్తి ప్రచురించిన పెద్ద ఫొటో హిందూ దినపత్రిక తర్వాత అత్యుత్తమంగా ఉన్నట్లు ప్రశంసించారు. ఇవన్నీ ఉన్నా న్యూస్ ప్రింట్ వ్యయం, జీతభత్యాలు వగైరాలు పెరగడంతో, పత్రిక నిర్వహణ కష్టంగా మారింది. అడ్వర్‌టైజ్‌మెంట్లు చాలని స్థితి. ఆ దశలో యాజమాన్యం ఆరు పేజీల పత్రికను నాలుగు పేజీలకు తగ్గించాలని నిర్ణయించింది. ఇతర పత్రికల పోటీని తట్టుకోవడమే కష్టంగా ఉన్న తరుణంలో ఉన్న పేజీలను తగ్గించడం, పత్రికల్లో వచ్చే ప్రధాన విషయాలేవీ దెబ్బతినకుండా ముందే తగు ప్రణాళిక తయారైంది. ఏమైనా ప్రజాశక్తి రాజకీయ నిబద్ధత, పాఠకాభిమానం దాన్ని నిలబెట్టాయి.

ఈ కాలమంతటా సాంకేతికంగానూ, సిబ్బంది దృష్ట్యాను ప్రజాశక్తి హంగులు సమకూర్చుకుంటూనే వచ్చింది. ఉన్నంతలో అదనపు ఆకర్షణలు, శీర్షికలను జత చేసింది. అన్నిటికన్నా ముఖ్యంగా రాజకీయ నైశిత్యాన్ని నిలబెట్టడంలో విశేష కృషి చేసింది. రాష్ట్రంలోని రాజకీయ సీనియర్ నాయకుల్లో ఒకరుగా, కమ్యూనిస్టు వ్యాఖ్యాతల్లో అగ్రగణ్యుడుగా పేరెన్నికగన్న మోటూరు సంపాదకీయం దానికి పెద్ద పెట్టుబడి కాగా, ఉత్సాహం, అంకితభావం గల సంపాదకవర్గం, యాజమాన్యం, సిబ్బంది దాన్ని ముందుకు నడిపే సైన్యంగా పనిచేశారు. అప్పటికే రంగంలో ఉన్న పత్రికలకు ధీటుగా అది ముందుకు సాగింది.

1984 ఎన్నికల పోరాటంలో ప్రజాశక్తి ఇచ్చిన సమాచారం, ప్రత్యేక ఫీచరింగ్ నినాదాలు వంటివి అందరినీ ఆకర్షించాయి. 1985లో కారంచేడులో దళితులపై హత్యాకాండ జరిగింది. ఆ వార్తను ముందుగా ఇచ్చిన వాటిలో ప్రజాశక్తి ఒకటి. తర్వాత కూడా ఆ వివరాలను ప్రత్యేక ప్రాధాన్యతతో ఇస్తూ వచ్చింది. 1985 మే 25న సుందరయ్య కన్నుమూశారు. పత్రిక మొదటి పేజీలో ఆయన పెద్ద ఫోటోతో రాసిన లీడ్ పాఠకులను కదిలించింది. లౌకిక పార్టీల ఆధ్వర్యంలో సాగిన ఉద్యమాలకు ఎప్పుడూ ప్రజాశక్తి వాణిలా పని చేస్తూ వచ్చింది. దానితో పాటు పలు శీర్షికల ద్వారా రాజకీయ, సైద్ధాంతిక చైతన్యం పంచిపెట్టింది.

1988 డిసెంబర్‌లో వంగవీటి మోహనరంగా హత్యానంతరం అల్లర్లు తీవ్ర ఉద్రిక్తతలకు దారితీశాయి. సంయమనంతో, సమతుల్యతతో వ్యవహరించి వాస్తవాలను వెలికితీసి ప్రచురించింది. 1987 తర్వాత రాజీవ్‌గాంధీ బోఫోర్స్ కుంభకోణం దేశాన్ని కుదిపేసింది. ఆ సమాచారాన్ని తేవడంలో ప్రజాశక్తి ప్రముఖ పాత్ర వహించింది. హిందూ దినపత్రిక సహ సంపాదకునిగా ఉన్న ఎన్.రామ్ బోఫోర్స్ కుంభకోణం తాలూకా కీలక పత్రాలను తమ పత్రికలో ప్రచురించడానికి అప్పటి సంపాదకులు అంగీకరించనందున ఇతర పత్రికల ద్వారా విడుదల చేశారు. తెలుగులో ఆయన ప్రజాశక్తిని ఎంచుకున్నారు. బోఫోర్స్ వార్తల ఫీచరింగ్‌తో వచ్చిన ప్రజాశక్తి మార్కెట్లో పెద్ద సంచలనమైంది. ఆ నేపథ్యంలో 1989లో కేంద్రంలో నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం వచ్చింది. రాష్ట్రంలోని తెలుగుదేశం ఓడిపోయి, కాంగ్రెస్ అధికారం చేపట్టడంతో ప్రజాశక్తి రాజకీయ బాధ్యత పెరిగింది. రాజకీయాంశాలతో పాటు పత్రిక ఆదాయాన్ని పెంచే అడ్వర్‌టైజ్‌మెంట్లు, ఇతర యంత్రాంగాన్ని పెంచుకోవడంపై కేంద్రీకరణ పెరిగింది.

1991లో దశమ వార్షికోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎన్.రామ్ ప్రజాశక్తి సాంకేతిక పద్ధతులను చూసి ఆనందాశ్చర్యాలు వెలిబుచ్చారు. చేతి కంపోజు నుంచి ఒకేసారి పేజినేషన్‌కు వెళ్లారంటే బూర్జువా దశను దాటి సోషలిస్టు దశలోకి ప్రవేశించారన్న మాట అని చమత్కరించారు. సుందరయ్య రాజకీయాలతో పాటు సాంకేతిక అభివృద్ధి గురించి తనతో తరచూ చర్చించేవారని, ప్రజాశక్తిని చూస్తుంటే ఆయన కలలు నిజమైనట్లు అనిపిస్తోందని రామ్ కరతాళధ్వనుల మధ్య అన్నారు. పదో వార్షికోత్సవానికి సోదర పత్రికల సంపాదకులందరూ హాజరై అభినందించారు.

కొత్త పుంతలు

విద్యుచ్ఛక్తి ఉద్యమంతో మొదలెట్టి ప్రజాశక్తి ప్రజా ఉద్యమాలతో, ప్రపంచీకరణ వ్యతిరేక పోరాటాలతో పూర్తిగా మమేకమైంది. పత్రికలో శీర్షికలు పెరుగుదలే కాక మరింత జనరంజకంగా మారాయి. యంత్రాంగం విస్తరించింది. చిరకాలంగా ఉన్న లోగో సహా అనేక మార్పులు జరిగాయి.

2001లో 20వ వార్షికోత్సవంలో తిరుపతి ఎడిషన్ మొదలైంది. ఇక ఆ తర్వాత చకచకా ఎడిషన్లు పెరిగాయి. ఖమ్మం, కర్నూలు, రాజమండ్రి, కరీంనగర్, శ్రీకాకుళం, ఒంగోలు ఎడిషన్లు వచ్చాయి. ఇంతేకాక వందల సంఖ్యలో కంప్యూటర్ కేంద్రాలు వెలిశాయి. జిల్లా సబ్ సెంటర్లు ఏర్పడ్డాయి. 2004 నుంచి జిల్లాల టాబ్లాయిడ్స్ కూడా మొదలయ్యాయి. సిబ్బంది పెరిగారు. పెరిగిన యంత్రాంగం, విస్తరించిన పునాది, మారిన దృక్పథం ఇవన్నీ కలిసి ప్రజాశక్తిని తెలుగు పత్రికా లోకంలో ఒక విలక్షణ ప్రగతిశీల పత్రికను చేశాయి. ఫలితంగా దాని ప్రతిష్ట, ప్రజాదరణ పెరిగాయి. 1997లో విశాఖ ఎడిషన్ రాష్ట్రంలో మూడో ఎడిషన్‌గా, 2006 నవంబరు 7వ తేదీన శ్రీకాకుళం ఎడిషన్ రాష్ట్రంలో తొమ్మిదో ఎడిషన్‌గా, ఆ తర్వాత ఒంగోలు పది, అనంతపురం 11 ఎడిషన్‌గా ప్రారంభమయ్యాయి. రాష్ట్ర విభజన అనంతరం నవ్యాంధ్రప్రదేశ్‌లో ప్రజాశక్తి కొనసాగుతోంది. తెలంగాణలో 2015 మార్చి 21 నుంచి 'నవ తెలంగాణ' పత్రికగా రూపాంతరం చెందింది.

మరిన్ని ఎడిషన్లు

1994లో హైదరాబాదు ఎడిషన్ ప్రారంభమైంది. ఆ ప్రతిపాదనకు మొదట చాలా మంది భయపడ్డారు. కానీ అధునాతన సాంకేతిక సదుపాయాలతో సులభంగానే ఎడిషన్ ప్రారంభమైంది. జయప్రదంగా నడిచింది. ఇది తెలుగులో వామపక్ష పత్రికల చరిత్రలో కొత్త అధ్యాయం. తర్వాత కాలంలో ప్రత్యేక సంచికలు మరింత ఎక్కువగా వచ్చాయి. పత్రిక ఎనిమిది పేజీలైంది. శీర్షికలు పెరిగాయి. కంప్యూటర్ కేంద్రాలు పెరిగాయి. 1999లో పత్రిక కేంద్ర కార్యాలయం విజయవాడ నుంచి హైదరాబాద్‌కు మారింది.

అనంతలో ప్రజాశక్తి ఎడిషన్ ప్రారంభం

2017 ఆగస్టు 7వ తేదీ అనంతపురం జిల్లాలో ప్రజాశక్తి ఎడిషన్ కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. అంతకు మునుపు కర్నూలు ఎడిషన్ కేంద్రంగా అనంతపురం జిల్లా పేజీలు ముద్రణ అయ్యేవి. జిల్లా పాఠకులకు ప్రజాశక్తిని మరింత చేరువ చేయాలన్న ఉద్దేశంతో ప్రజాశక్తి ఎడిషన్ కార్యాలయాన్ని ప్రారంభించారు. కేవలం రెండు నెలల వ్యవధిలోనే ఎడిషన్ కార్యాలయాన్ని అందుబాటులోకి తీసుకొచ్చారు. అప్పటి సమాచార శాఖ మంత్రి, ఇప్పటి రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, మాజీ ఎమ్మెల్సీ గేయానంద్, అప్పటి ప్రజాశక్తి ఎడిటర్ ఎంవిఎస్.శర్మతో పాటు పలువురు ప్రజాశక్తి అభిమానులు, పాఠకుల సమక్షంలో ఎడిషన్‌ను ప్రారంభించారు. అప్పటి నుంచి జిల్లాలోనే ప్రజాశక్తి పత్రిక ముద్రణ అవుతూ పాఠకులకు ఉదయాన్నే చేరుతోంది.

ప్రజాశక్తి రజతోత్సవ సభలో పాల్గొన్న అప్పటి ప్రధాని మన్మోహన్‌సింగ్, ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి (ఫైల్‌ఫొటో)

మరో మలుపు

1990 ప్రజాశక్తిలో మరో మలుపు. అందులో ఒకటి కంప్యూటర్ల ప్రవేశం. మరొకటి రంగురంగుల ప్రత్యేక సంచికల ప్రారంభం. అప్పటికే పలు దినపత్రికలు కంప్యూటర్లను ప్రవేశ పెట్టాయి. కాస్త ఆలస్యమైనా సమగ్రంగా ప్రజాశక్తి కంప్యూటరీకరణను చేపట్టింది. ఉద్యమ శ్రేయోభిలాషి కొండయ్య అందుకు దోహదపడ్డారు. 1999 మే 19 నుంచి కంప్యూటర్ మీద తేవాలనుకుంది. సిబ్బంది ఉత్సాహం వల్ల మే 1 నుంచే తేగలిగారు. ఇతర పత్రికలు మ్యాటర్ వరకూ కంప్యూటర్‌పై చేసి, లే అవుట్, పేస్టింగ్ చేసేవి. కానీ ప్రజాశక్తి ఒకేసారి పేజీనేషన్ చేయడం విశేషం. కంప్యూటర్ వ్యవస్థను లోతుగా అధ్యయనం చేసిన సిబ్బంది, బాధ్యులు అనేక నూతన ప్రక్రియలను అన్వేషించారు. ఆ విధంగా పత్రిక కొత్త ఆకర్షణ సంతరించుకోవడానికి దోహదపడ్డారు. 1990లో గోదావరి గైడ్ పేరిట పుష్కరాల ప్రత్యేక సంచిక వచ్చింది. ప్రజాశక్తి ప్రత్యేక సంచికలు ప్రతిష్టాత్మకంగా రావడానికి అది నాంది పలికింది.

హిందూపురానికి తలమానికం

శ్రీ బాలాజీ విద్యాసంస్థలు

జూనియర్, డిగ్రీ కళాశాలల్లో అత్యుత్తమ ఫలితాలు : ప్రిన్సిపల్ వీరభద్రప్ప

ప్రజాశక్తి-హిందూపురం

విద్యా వికాసానికి నిలయంగా పట్టణానికి తలమానికంగా శ్రీ బాలాజీ జూనియర్, డిగ్రీ విద్యాసంస్థలు ఉన్నాయని, ఇందులో చదువుకున్న విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించడం ఏటా ఆనవాయితీగా వస్తుందని కళాశాల ప్రిన్సిపల్ వీరభద్రప్ప పేర్కొన్నారు. బిబిఎ విభాగంలో ఏకంగా శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం పరిధిలో మొదటి ర్యాంకు సాధించిన ఘనత కళాశాలకే దక్కుతుందన్నారు. 2023-24 విద్యా సంవత్సరంలో ఇంటర్, డిగ్రీతో పాటు బిబిఎలో కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచారన్నారు. ఇంటర్‌లో ఎంపిసి, బైపిసి, సిఇసి, హెచ్ఇసి, బిబిఎలో మార్కెటింగ్, హెచ్ఆర్, ఫైనాన్స్, బికాం కంప్యూటర్ అప్లికేషన్స్, బిఎస్సీ మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, కంప్యూటర్ సైన్స్, కంప్యూటర్ స్టాటిస్టిక్స్, ఎలక్ట్రానిక్స్, బయో టెక్నాలజీ గ్రూపులు కళాశాలలో అందుబాటులో ఉన్నాయి. జిల్లాలోనే ఏ గ్రేడ్ సాధించిన ఏకైక కళాశాల శ్రీ బాలాజీ కళాశాల అన్నారు. దీనిని గుర్తించి ప్రభుత్వం ఐఎస్ఓ సర్టిఫికెట్ కూడా అందించిందన్నారు. రాయలసీమలోనే శ్రీ బాలాజీ జూనియర్, డిగ్రీ కళాశాలకు మంచి గుర్తింపు ఉందన్నారు. అడ్వాన్స్ వే టీచింగ్ స్కిల్స్, డిజిటల్ తరగతి గదులతో నూతన సాంకేతిక విద్యాబోధన అందిస్తుందన్నారు. బాల, బలికలకు వేర్వేరుగా అధునాతన సౌకర్యాలతో హాస్టల్ వసతి కల్పించామన్నారు. ప్రభుత్వ పోటీ పరీక్షలకు కళాశాలలో ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామన్నారు. విద్యార్థుల్లో సామాజిక బాధ్యత పెంచడానికి ఎన్ఎస్ఎస్ విభాగం ఉందన్నారు. ఏటా గ్రామీణ ప్రాంతాల్లో ప్రత్యేక క్యాంపులు నిర్వహించి సేవా కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ప్రతి విద్యార్థి పట్ల వ్యక్తిగత శ్రద్ధ తీసుకొని ప్రతి వారం పరీక్షలు నిర్వహించి ఫలితాలను ఎప్పటికప్పుడు తల్లిదండ్రులకు అందిస్తున్నామన్నారు. ఇందులో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి వందశాతం ఫలితాలు సాధిస్తున్నామన్నారు. విశ్వవిద్యాలయ పరిధిలో మంచి ర్యాంకులు సాధించడానికి కావాల్సిన తర్ఫీదు ఇస్తున్నామన్నారు. కేవలం చదువే కాకుండా క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమల్లో సైతం ప్రోత్సహిస్తున్నామన్నారు. కళాశాలలో చదివే ప్రతి ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ విద్యార్థులకు ప్రభుత్వ ఉపకార వేతనం అందేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు.

ప్రిన్సిపల్ వీరభద్రప్ప

జాతీయ సదస్సులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులతో ప్రిన్సిపల్ వీరభద్రప్ప

జాతీయ విద్యా విధానం వివేకానంద మిలీనియం స్కూల్ సొంతం

ప్రజాశక్తి-హిందూపురం

పట్టణ వాసులు జాతీయ విద్యా విధానం కోసం సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సి ఉండేదని, పట్టణ వాసుల సౌకర్యార్థం జాతీయ విద్యా విధానంతో కూడిన విద్యను వివేకానంద మిలీనియం స్కూల్‌లో అందిస్తున్నామని పాఠశాల కరస్పాండెంట్ వైశాలి రాంప్రసాద్ తెలిపారు. హిందూపురం కేంద్రంగా 2018లో విద్యాసంస్థను ప్రారంభించామన్నారు. తక్కువ ఫీజులతో కార్పొరేట్ విద్యాసంస్థలకు ధీటుగా ఫలితాలను సాధిస్తున్నామన్నారు. తమ పిల్లలను కార్పొరేట్ స్థాయిలో చదివించాలన్న మధ్యతరగతి, చిరుద్యోగుల కలలను సాకారం చేయాలన్న ఉద్దేశంతో పాఠశాలను ప్రారంభించినట్లు తెలిపారు. పాఠశాలలో మౌలిక సదుపాయాలు, కార్పొరేట్ కంటే తాము మెరుగ్గా ఉండాలన్న ఉద్దేశంతో సువిశాల, ఆహ్లాదకర వాతావరణంలో పాఠశాలను ఏర్పాటు చేశామన్నారు. పోటీ ప్రపంచానికి దీటుగా ఐఐటి, జేఈఈ నీట్ లాంటి విద్యలో రాణించేలా పాఠశాల స్థాయి నుంచి విద్యార్థులకు శిక్షణను అందిస్తున్న ఏకైక విద్యాసంస్థ అన్నారు. విద్యార్థులకు విద్యతో పాటు సాంస్కతిక, సామాజిక, క్రీడా తదితర విభిన్న రంగాల్లో రాణించేలా ప్రణాళికలు రూపొందించి వారి సర్వతోముఖావద్ధే లక్ష్యంగా వివేకానంద మిలీనియం స్కూల్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యా సంస్థ ఉమ్మడి

బైసాని రాంప్రసాద్

కరస్పాండెంట్ బైసాని రాంప్రసాద్

జిల్లాలోని ప్రముఖ విద్యా సంస్థగా గుర్తింపు పొందిందని అన్నారు. 2023-24 విద్యా సంవత్సరంలో సిబిఎస్ఈ బోర్డు నిర్వహించిన పదవ తరగతి ఫలితాల్లో 100 శాతం ఫలితాలు సాధించినట్లు చెప్పారు. జిల్లా స్థాయిలో ఎస్.ఆత్రేయ 485/500 మార్కులను సాధించి ప్రథమ స్థానంలో నిలిచారన్నారు. ఎండి.ముజామ్మిల్ 747/500 మార్కులు సాధించి పట్టణంలో ప్రథమ స్థానం సాధించారన్నారు. ఎం.జితేంద్ర సాయి 465/500, క్రిష్ అనిల్ హరన్ 459/500, కెయు.ధతి శ్రీ 458/500, ఆర్యన్ ఆనంద్ 454/500, ఎం హర్షిత 439/500, దక్షిత 423/500, గణేష్ 417/500, లేఖ్య మనోజ్ఞ 413/500, అయిషా సిద్ది ఖా 401/500 మార్కులు సాధించడంతో పాటు మిగిలిన విద్యార్థులందరూ ప్రథమ శ్రేణి మార్కులతో ఉత్తీర్ణత సాధించి పాఠశాల కీర్తి ప్రతిష్టలను జిల్లా, రాష్ట్ర స్థాయి వరకు చాటారని తెలిపారు. ఈ ఫలితాలే తమ విద్యా సంస్థ పటిష్ట విద్యా బోధనలకు నిదర్శనంగా నిలుస్తాయని అన్నారు. విద్యా బోధనలో జాతీయ విద్యా సంస్థలలో అందించే ఐఐటి, జేఈఈ, నీట్ లాంటి ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. దాంతో విద్యార్థుల అత్యుత్తమ ఫలితాల సాధనకు సాధ్యమవుతుంది అన్నారు.

District Topper

B.S.ATHREYA
485/500

Town 2nd Topper

M.D.MUZAMMIL
474/500

M.JITHENDRA SAI
465/500

KRRISH ANIL HARAN
459/500

K.U.DHRUTHI SREE
458/500

ARYAN ANAND
454/500

M.HARSHITHA
439/500

అక్షర బడిలో.. టీచరమ్మలు

ప్రజాశక్తి-హిందూపురం

'ఇల్లాలి చదువు ఇంటికి వెలుగు'.. అంటారు పెద్దలు. అవును ఇది నిజం ఇల్లాలి చదువు ఆ కుటుంబానికే కాదు.. సమాజానికి వెలుగునిస్తుంది. మహిళలకు ఉండే ప్రాధాన్యత అది. అలాంటి మహిళ ఉపాధ్యాయురాలిగా ఉంటే ఇంకెంత మందిని తీర్చుదిద్దుతుందో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. జిల్లాకు కలెక్టర్ అయినా, ఢిల్లీకి రాజైనా ఓనమాలు దిద్దేది అమ్మఒడిలోనే. మహిళలకు ఓర్పు, సహనం ఎక్కువ. అందుకే వీరు ఎంచుకున్న రంగంలో రాణిస్తుంటారు. ప్రస్తుత తరుణంలో అత్యధిక మంది మహిళలు ఉపాధ్యాయునులుగా రాణిస్తున్నారు. ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో టీరమ్మలుగా వీరు పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పుతున్నారు. ఇటీవలి కాలంలో జిల్లాలో మహిళా ఉపాధ్యాయునుల ప్రాధాన్యత పెరగింది. ముఖ్యంగా ప్రయివేటు పాఠశాలల్లో వీరి సంఖ్య గణనీయంగా పెరిగింది. ప్రయివేటు పాఠశాలల్లో నర్సరీ నుంచి 10వ తరగతి వరకు పాఠాలు చెప్పే వారిలో 70 శాతం మంది పంతులమ్మలే ఉంటున్నారు. ఇక ప్రభుత్వ పాఠశాలల్లో 50 శాతం మంది ఉపాధ్యాయునులు ఉన్నారు. అక్షరబడిలో టీచరమ్మల పాత్రపై ప్రజాశక్తి అందిస్తున్న ప్రత్యేక కథనం...

కరువు జిల్లా అనంతపురంలో విద్యాభివృద్ధి బాగా ఉంది. రోజు కూలి పనులు చేసుకునే వారు సైతం వారి పిల్లలను చదివిస్తుంటారు. గడిచిన దశాబ్ద కాలంలో జిల్లాలో విద్యార్థుల సంఖ్య పెరగడమే ఇందుకు నిదర్శనం. జిల్లాలో ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు ఎనిమిది వేల వరకు ఉన్నాయి. వీటి పరిధిలో

మూడు లక్షల మంది విద్యాభ్యాసం చేస్తున్నారు. బడిలో విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల కృషి మరువలేనిది. అందులోనూ మహిళా ఉపాధ్యాయునులు తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలను ఇస్తున్నాయి. నర్సరీలో చేరే

ఉపాధ్యాయినులుగా మహిళల రాణింపు

ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో వారే అధికం

చిన్నారులకు ఒక కొత్త వాతావరణం ఉంటుంది. అప్పటి వరకు వారికి తల్లిదండ్రులే ప్రపంచం. వారిని మురిపించేలా మచ్చిక చేసుకుని పాఠాలు చెప్పాలంటే మహిళలే అవసరం. అందుకే నర్సరీ నుంచి యూకేజీ వరకూ అత్యధిశాతం ఉపాధ్యాయునులే ఉంటారు. వారు చిన్నారులతో కలిసి పోయి ఆటలాడిస్తూ, పద్యాలు చెబుతూ పాఠాల్లోకి తీసుకెళ్తారు. ముఖ్యంగా ప్రయివేటు పాఠశాలల్లో దాదాపు 70 శాతం మంది ఉపాధ్యాయునులే పని చేస్తున్నారంటే వారు ఆ రంగంలో ఎంతలా రాణిస్తున్నారో ఇట్టే అర్థం చేసుకోవచ్చు.

ఉపాధ్యాయినుల కృషి

చిన్నారులకు విద్యాభ్యాసం అందించడంలో ఉపాధ్యాయినుల కృషి ప్రత్యేకంగా ఉంటోంది. పాఠశాలల్లో ఉపాధ్యాయినులు ఉన్నారన్న భరోసాతో మూడేళ్లు నిండిన పిల్లలను పాఠశాలలకు పంపడానికి తల్లిదండ్రులు ఏమాత్రం వెనుకాడడం లేదు. తల్లి ఆలన.. తండ్రి పాలన పాఠవాలల్లో ఉపాధ్యాయినుల నుంచి వస్తుందన్న ఆలోచన నేటి తల్లిదండ్రుల్లో కన్పిస్తోంది. చదువుతో పాటు వివిధ సాంస్కృతిక కార్యక్రమాల్లో చిన్నారులను తీర్చిదిద్దుతున్నారు. సమాజంపై ప్రేమ, దేశభక్తిని చిన్నారుల్లో చిన్నతనం నుంచే పెంచుతున్నారు. తల్లి, తండ్రి, గురువు, దేశం అన్న అభిమానం చిన్నారుల్లో కలిగించడంలో ఉపాధ్యాయినుల కృషి మరువలేనిది.

గురువుకు వందనం..!

గురువులు చెప్పే పాఠాల్లోంచి..వారు చెప్పే మంచి చెడుల్లోంచి విద్యార్థుల భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది. ఉపాధ్యాయుడు ప్రభావం విద్యార్థులపై చాలా ఉంటుంది. గురువు చెప్పే పాఠాల్లోంచే విద్యార్థులు ప్రపంచాన్ని తెలుసుకుంటారు. ఉన్నత వ్యక్తులుగా ఎదుగుతారు. ఈ ప్రపంచంలో ఏ వ్యక్తికైనా తొలి గురువు అమ్మే. కానీ తల్లిదండ్రుల తరువాత అంతటి స్థానం గురువే. ప్రతి ఒక్కరికి జీవితంలో స్ఫూర్తి నింపి, దిశా నిర్దేశం చేసే వ్యక్తి గురువు ఒక్కరే...

ప్రజాశక్తి - హిందూపురం

ఆదియుగం నుంచి ఆధునిక యుగం వరకు ఆయనే రుషి.. జీవన వికాసానికి నిచ్చెన వేసే అక్షర కార్మికుడు.. సమాజ దేవాలయానికి నిజమైన రక్షకుడు.. జీవితానికి దిక్సూచి.. ఆయనెవరో కాదు మనందరికీ విద్యా బుద్ధులు నేర్పే గురువు. అందుకే మన సమాజంలో అమ్మా నాన్నల తర్వాతి స్థానం గురువులకు ఇచ్చారు. శిశువును లోకానికి పరిచయం చేసిన అమ్మ మొదటి గురువైతే.. గుండెలపై తన్నుతూ ఆటలాడే శిశువుకు నడక నేర్పే నాన్న రెండో గురువు. ఆ తర్వాత ఈ లోకంలో ఎలా నడుచుకోవాలో నేర్పి, విద్యా బుద్ధులు అందించే ఉపాధ్యాయుడు మూడో గురువు. అందుకే పెద్దలు మాతృదేవో భవ.. పితృదేవో భవ.. ఆచార్య దేవోభవ అన్నారు.

ఉపాధ్యాయులు ఏది మంచి ఏది చెడు బోధిస్తారు. విద్యార్థులను భవిష్యత్ నాయకులుగా తీర్చి దిద్దుతారు. దేవుడు, గురువు పక్క పక్కనే ఉంటే నేను మొదట గురువుకే నమస్కరిస్తా అన్నారు మహానుభావుడు కబీర్ దాస్. ఎందుకంటే.. ఆయన భగవంతుడు అని మొదట తనకు చెప్పింది గురువే కాబట్టి అని వివరించారు. సమాజంలో గురువుకు ఉన్న స్థానం అంత గొప్పది. 'గు' అంటే చీకటి, 'రు' అంటే పోగొట్టేది అని అర్థం. అంటే మనలో అజ్ఞాన పొరలు తొలగించి, జ్ఞానదీప్తిని వెలిగించేవాడు గురువు అన్న మాట.

ఎంతోమంది గురువులు..అందరికి నమస్కారాలు..

ప్రపంచవ్యాప్తంగా ఎంతోమంది గురువులున్నారు. అన్నె సలీవాన్, నాన్సీ ఎట్‌వెల్, హెలెన్ కెల్లర్, అల్బర్ట్ ఐన్‌స్టీన్, అరిస్టాటిల్, అయాన్ ర్యాండ్, గెలీలియో, న్యూటన్, పైథాగోరస్, కన్‌ఫ్యూసియస్, డాక్టర్ సర్వేపల్లి రాధాకష్టన్ వంటి ఎంతోమంది విద్యాబోధకులుగా ఆదర్శంగా నిలిచారు. పురాణాల్లో సైతం దక్షిణామూర్తి, విశ్వామిత్రుడు, సాందీపుడు, పరుశురాముడు, ఆదిశంకరా చార్యులు, ద్రోణాచార్య, రామకృష్ణపరమహంస వంటి వారిని గురువులుగా పూజించేవారని గ్రంథాలు చెబుతున్నాయి.